## విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com

www.todaytelangananews.com



TO-DAY TELANGANA News Channel

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక నిజం మా నైజం


పంచాంగం - 22 సెప్టెంబర్ 2025 - సోమవారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
దక్షిణాయనం - శరత్ ఋతువు
ఆశ్వయుజ మాసం - శుక్లపక్షం
సూర్యోదయం - ఉ. 6:08
సూర్యాస్తమయం - సా. 6:08
తిథి - పాడ్యమి రా. 2:57ం వరకు
తరువాత విదియ
సంస్కృత వారం - ఇందు వాసరః
నక్షత్రం - ఉత్తర ఫల్గుని(ఉత్తర) ఉ. 11:21 వరకు
తరువాత హస్త
యోగం - శుక్ల రా. 7:52 వరకు
కరణం - స్తుఘ్నమ మ. 2:09 వరకు, స్తుఘ్నమ మ. 2:09 వరకు
వర్జ్యం - రా. 8:35 నుండి రా. 10:20 వరకు
దుర్ముహూర్తం - మ. 12:32 నుండి మ. 1:20 వరకు, మ. 2:56 నుండి మ. 3:44 వరకు
రాహుకాలం - ఉ. 7:38 నుండి ఉ. 9:08 వరకు
యమగండం - ఉ. 10:38 నుండి మ. 12:08 వరకు
గుళికాకాలం - మ. 1:38 నుండి మ. 3:08 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:32 నుండి తె. 5:20 వరకు
అమృత ఘడియలు - లేదు


సంపుటి: 3 సంచిక: 02 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ సోమవారం, సెప్టెంబర్ 22 2025 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


## జిఎస్టితో 'వన్ నేషన్-వన్ ట్యాక్స్'
# కల సాకారం: మోడీ



**న్యూఢిల్లీ సెప్టెంబర్ 21:** సోమవారం నుంచి కొత్త జిఎస్‌టి శ్లాబ్ రేట్లు అందుబాటులోకి రానున్న వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతినుద్దేశించి ప్రసంగించారు. తన ప్రసంగంలో ఆయన మొదటిగా దేశ ప్రజలకు దేవీ నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేశారు. "రేపటి నుంచి కొత్త చరిత్ర ప్రారంభం అవుతుంది. రేపటి నుంచి జిఎస్టి ఉత్సవ్ ప్రారంభం అవుతుంది. జిఎస్టి మార్పులతో పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరిగింది. దేశమంతా సంతోషపడే జిఎస్టి సంస్కరణలు అమల్లోకి వస్తున్నాయి. జిఎస్టి 2.0 సంస్కరణలు భారత వృద్ధిరేటుకు మరింత ఊతమిస్తాయి. కొత్త జిఎస్టి వల్ల ఉత్పత్తిదారులకు, వినియోదారులకు ఇద్దరికీ ప్రయోజనమే. జిఎస్టి సంస్కరణలు ఆత్మ నిర్భర్ భారత్‌కు ఊతమిస్తాయి. జిఎస్టి సంస్కరణలతో పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుంది" అని మోడీ అన్నారు. గతంలో దేశంలో రకరకాల పేర్లతో ఎన్నో పన్నులు ఉండేవని ప్రధాని మోడీ అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని రకాల పన్నులను రద్దు చేసి జిఎస్టిని తీసుకువచ్చామని పేర్కొన్నారు. "జిఎస్టి సంస్కరణలతో ప్రజల పొదుపు పెరుగుతుంది. ప్రజలను గందరగోళం నుంచి జిఎస్టి బయటపడేసింది. పన్నుల సంస్కరణలతో వృద్ధిరేటు స్థిరంగా కొనసాగుతోంది. జిఎస్టితో మిగతా2లో...

## ఏడు యుద్ధాలు ఆపా..
# 'నోబెల్' నాకే ఇవ్వాలి?: ట్రంప్

### భారత్-పాక్ ఘర్షణ ఆపింది నేనే మరోసారి ట్రంప్ వ్యాఖ్య
### రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపితే ఖచ్చితంగా నోబెల్ బహుమతి వస్తుందని ఆశాభావం



**వాషింగ్టన్ సెప్టెంబర్ 21** భారతదేశం- పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని తానే నివారించినట్లు అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించారు. వాణిజ్యం ద్వారా ఆవివాదాన్ని పరిష్కరించానన్నారు. ఈ ఏడాది ఏడు యుద్ధాలను నివారించిన తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. శనివారం అమెరికన్ కార్నర్ స్టోన్ ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకుల విందు సందర్భంగా ట్రంప్ ప్రసంగించారు. తాము శాంతి ఒప్పందాలను రూపొందించి, యుద్ధాలను నివారించామని, అలాగే, భారతదేశం- పాకిస్తాన్, థాయిలాండ్- కంబోడియా మధ్య యుద్ధాలను ఆపివేశామని ట్రంప్ అన్నారు. భారతదేశం- పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని వాణిజ్యం ద్వారా తాను ఆపిన విషయాన్ని వివరించారు. రెండు దేశాల నాయకులపట్ల మిగతా2లో...

## రాష్ట్రం అంతా సౌభాగ్యంగా
# ఉండాలి

### ఈ తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ తో సుఖశాంతులు పెంపొందాలి
### మహిళలు సంపదతో ఆర్థికంగా ఎదగాలి
### హనుమకొండ వేయి స్తంభాల దేవాలయం వద్ద రాష్ట్ర స్థాయి బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవం లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ప్రారంభోత్సవ వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్క, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు



2లో



## చిట్టి తల్లీ నిశ్చింతగా
# చదువుకో..

### కెజిబివిలో సీటు ఇప్పించే బాధ్యత నాది: లోకేష్

**అమరావతి సెప్టెంబర్ 21:** కెజిబివిలో సీటు రాలేదని పత్తి పొలాల్లో కూలీగా వెళుతున్న జెస్సీ కథనం తనని కదిలించిందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. చదువుకోవాలనే జెస్సీ ఆశను వెలుగులోకి తీసుకొచ్చిన మీడియాకు అభినందనలు తెలిపారు. నారా లోకేష్ తన సోషల్ మీడియా ఖాతాలో స్పందించారు. విద్యాశాఖ అధికారులతో మాట్లాడానని, చిట్టి తల్లీ! కెజిబివిలో సీటు వస్తుందని స్పష్టం చేశారు. నిశ్చింతగా చదువుకో! పరిస్థితులు ఏమైనా కానీ పుస్తకాలు, పెన్ను పట్టాల్సిన చేతులు పత్తి చేలో మగ్గిపోవడం బాధాకరమన్నారు. తల్లిదండ్రులు పిల్లలను బడికి మిగతా2లో...

## అమర వీరుల కుటుంబాలకు
# 25 వేల పెన్షన్ ఇవ్వాలి

### అమర వీరుల కుటుంబాలకు 25 వేల పెన్షన్ ఇవ్వాలి
### ఉద్యమకారులకు గుర్తింపునివ్వాలి
### తెలంగాణ బతుకు పోరాటమే' బతుకమ్మ'
### తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ. కోదండరాం
### తెలంగాణ అమరులను స్మరించుకుంటూ పెద్దలకు బియ్యం



2లో

## డివైడర్‌ను ఢీకొట్టిన కారు..

### ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి



**హైదరాబాద్ సెప్టెంబర్ 21:** బాపట్ల జిల్లా మార్టూరు మండలం కోలలపూడి వద్ద ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృత్యువాత పడ్డారు. తిరుపతి నుంచి పిఠాపురానికి వెళుతున్న కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. అతివేగం, కుక్క అడ్డురావడమే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే హైవే పెట్రోలింగ్ సిబ్బం ది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్ర గాయాలతో బయట పడ్డారు. క్షతగాత్రులను మిగతా2లో...

## రాష్ట్రంలో మూడు రోజుల పాటు
# వర్షాలు



2లో

## గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు...
### - 34 మంది మృతి



2లో



## ఆ విషయంలో చిన్నపిల్లాడిలా జగన్ మారాం చేస్తున్నారు: హోంమంత్రి

**అమరావతి సెప్టెంబర్ 21:** మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ప్రజలే ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని హోంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. ప్రతిపక్ష హోదా స్పీకర్ ఇచ్చేది కాదు అని ప్రతిపక్ష హోదా ప్రజలు ఇవ్వాలన్నారు. పులివెందుల ఎమ్మెల్యేగా అసెంబ్లీకి రావాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీకి వెళ్లే అవకాశం జగన్ ఎమ్మెల్యేలకు ఇవ్వకపోవడం దురదృష్టకరమని మిగతా2లో...

## వరద బాధితులకు సాయం అందించడంలో ప్రభుత్వం విఫలం: హరీష్ రావు



**హైదరాబాద్ సెప్టెంబర్ 21:** వరద బాధితులకు సాయం అందించడంలో రేవంత్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. రాంగోపాల్ పేట్‌లోని వరద ప్రాంతాల్లో హరీష్ రావు పర్యటించారు. మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో వరదముంపుకు గురైన 1500 కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి ఆయన హోదాను తగ్గించే విధంగా ఉందని, వరద బాధితులకు ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. నాలాల పూడిక తీత పనులు మిగతా2లో...

## జిఎస్టితో 'వన్ నేషన్-వన్ ట్యాక్స్' కల సాకారం: మోడీ

(మొదటి పేజీ తరువాయి)

'వన్ నేషన్-వన్ ట్యాక్స్' స్వప్నం సాకారమైంది. ఒక నగరం నుంచి మరో నగరానికి వస్తు రవాణా సులభమవుతోంది. రాష్ట్రాల మధ్య వస్తు రవాణా కూడా ఇకపై చౌకగా మారుంది. నిత్యావసర వస్తువులపై కేవలం 5 శాతం మాత్రమే పన్ను. జిఎస్టి కొత్త సంస్కరణలతో ఆర్థిక వ్యవస్థ మరింత పరుగులు పెడుతుంది. పేదలు, మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే అనేక వస్తువులపై సున్నా శాతం జిఎస్టి ఉంటుంది. కొన్ని వస్తువులపై 5 శాతం జిఎస్టి మాత్రమే ఉంటుంది. మధ్యతరగతి ప్రజలపై పన్ను భారం తగ్గించేందుకే రూ.12 లక్షల వరకూ ఐటి మినహాయింపు ఇచ్చాం." అని మోడీ అన్నారు.జిఎస్టి తగ్గింపుతో దుకాణాల యజమానులు కూడా సంతోషంగా ఉన్నారు అని మోదీ పేర్కొన్నారు. "నాగరిక్ దేవోభవ.. నినాదంతో మేం ముందుకెళ్తున్నాం. జిఎస్టి తగ్గించడంతో కుటీర పరిశ్రమలకు ఎంతో మేలు జరుగుతోంది. దేశ ప్రజలంతా స్వదేశీ మంత్రం పాటించాల్సిన అవసరం ఉంది. విదేశీ వస్తువుల వినియోగం తగ్గించాల్సిన అవసరం ఉంది. హోటల్స్ సేవలపై కూడా జిఎస్టి తగ్గించాం. కొత్త సంస్కరణలు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమి స్తాయి.ఎంఎస్ఎంఇలకు అత్యధిక ప్రయోజనం చేకూరేలా మార్పులు చేశాం" అని మోడీ తెలిపారు.

## ఏడు యుద్ధాలు ఆపా.. 'నోబెల్' నాకే ఇవ్వాలి?: ట్రంప్

(మొదటి పేజీ తరువాయి)

తనకు గౌరవం ఉందని అంటూ, వారు అమెరికాతో వ్యాపారం చేయాలను కుంటున్నారని అన్నారు. తాను నివారించిన యుద్ధాలను ఏకరవు పెడుతూ, భారత్- పాకిస్తాన్, థాయిలాండ్- కంబోడియా, అర్మేనియా -కొసావో, సెర్బియా, ఇజ్రాయెల్ - ఉరాన్, ఈజిప్ట్- ఇథియోపియా, రువాండా - కాంగో యుద్ధాలు తన కారణంగానే ఆగిపోయాయని అమెరికా ప్రెసిడెంట్ చెప్పారు. వాటిలో 60శాతం వాణిజ్యం కారణంగానే ఆగిపోయాయని వెల్లడించారు. భారతదేశం-పాకిస్తాన్ అణ్వాయుధాలు గల దేశాలని, రెండు దేశాలు యుద్ధం ఆపని పక్షంలో వాణిజ్యం నిలిచిపోతుందని తాను హెచ్చరించడంతో వారు యుద్ధం నిలిపివేశారని ట్రంప్ మరో సారి పేర్కొన్నారు.రష్యా- ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ఆపగలిగితే, తనకు నోబెల్ బహుమతి ఇచ్చే అవకాశం ఉందని తనకు తెలిపారని ట్రంప్ వివరించారు. సరే మిగతా ఏడు యుద్ధాలను నివారించిన సంగతి ఏమిటని. ఒక్కో యుద్ధం నివారణకు ఒక్క నోబెల్ బహుమతి రావాలని ఆయన అన్నారు. కానీ, రష్యా -ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపివేస్తే, శాంతి బహుమతి పొందగలరని తెలిపారని అమెరికా ప్రెసిడెంట్ వివరించారు. రష్యా - ఉక్రెయిన్ యుద్ధం చాలా పెద్దయుద్ధం అని ట్రంప్ అన్నారు. రష్యా ప్రెసిడెంట్ పుతిన్ తో తనకు మంచి సంబంధాలు ఉండడంతో ఆ యుద్ధం నివారణ సులభంగా జరగగలదని తాను భావించానని ట్రంప్ తెలిపారు. పుతిన్ వైఖరి నిరాశ కలిగించిందని చెబుతూ, ఏమైనా యుద్ధం నివారించి, శాంతి నెలకొల్పి తీరతాం అన్న ఆశాభావాన్ని ట్రంప్ వ్యక్తం చేశారు.

## చిట్టి తల్లీ నిశ్చింతగా చదువుకో..

(మొదటి పేజీ తరువాయి)

పంపితే తల్లికి వందనం వస్తుందని, చక్కనైన యూనిఫామ్, పుస్తకాలు, బ్యాగు, బూట్లు, సాక్సులు, బెల్టు ఇస్తున్నామని లోకేష్ స్పష్టం చేశారు. సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నామని, మన బడిలో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత మాది అని పేర్కొన్నారు. పిల్లల భద్రత -భవితకు భరోసానిచ్చే బడికి మించిన సురక్షిత ప్రదేశం లేదని, విద్యకు పిల్లలను దూరం చేయొద్దని తల్లిదండ్రులను వేడుకుంటున్నానన్నారు.

## డివైడర్‌ను ఢీకొట్టిన కారు..

(మొదటి పేజీ తరువాయి)

ఆసుపత్రికి తరలించారు. మృతులను లక్ష్మణ్ (70), సుబ్బాయమ్మ (65), హేమంత్ (25)గా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రాష్ట్రంలో మూడు రోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్ సెప్టెంబర్ 21:** తూర్పు బంగాళాఖాతం దాని సమీపంలోని ఉత్తర బంగాళాఖాతంలో ఈ నెల 25వ తేదీ నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఈ ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీంతో సోమవారం రాష్ట్రంలో నిర్మల్, నిజామాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్క భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

## గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు... 34 మంది మృతి

**కైరో సెప్టెంబర్ 21:** ఐక్యరాజ్యసమితిలో పాలస్తీనా దేశాన్ని గుర్తించేందుకు అనేక దేశాలు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఇజ్రాయెల్ శనివారం రాత్రివేళ గాజా నగరంపై వైమానిక దాడులు చేసి 34 మంది పాలస్తీనీయుల ప్రాణాలు తీసింది. వారిలో పిల్లలు కూడా ఉన్నారని షిఫా ఆసుపత్రి ఆరోగ్య అధికారులు తెలిపారు. కాగా తాము హమాస్ సైనిక వసతులను పూర్తిగా ధ్వంసం చేయాలనకుంటున్నట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సోమవారం సమావేశం కానున్నది. ఇందులో అనేక దేశాలు పాలస్తీనాను ఓ దేశంగా గుర్తించాలనుకుంటున్నారు. వాటిలో యుకె, ఫ్రాన్స్,కెనడా, ఆస్ట్రేలియా, మల్టా, బెల్జియం, లగ్సెంబర్గ్ వంటివి ఉన్నాయి.ఇజ్రాయెల్ గత 23 నెలల్లో 65000కు పైగా గాజా ప్రజలను చంపేసింది. గాజాలో ఇప్పుడు 90 శాతం మంది నిరాశ్రయులయ్యారు. అక్కడ ఓ మానవ సంక్షోభం నెలకొని ఉంది. క్షామం విలయతాండవం చేస్తోంది.గాజా నగరం నుంచి పాలస్తీనీయులు కాలినడకన, కార్ల ద్వారా వెళ్లిపోతున్నారు. హమాస్ చేతిలో బందీలుగా ఉన్న ఇజ్రాయెలీల కుటుంబీకులు మాత్రం కాల్పుల విరమణ జరగాలని కోరుకుంటున్నారు.

## ఆ విషయంలో చిన్నపిల్లాడిలా జగన్ మారాం చేస్తున్నారు: హెూంమంత్రి

(మొదటి పేజీ తరువాయి)

ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలు చర్చించడానికి అసెంబ్లీ ఒక మంచి వేదిక అని, జగన్ అసెంబ్లీకి రాకపోతే మిగిలిన వైసిపి ఎమ్మెల్యేలను అస్లెంబీకి పంపాలన్నారు. ప్రతిపక్ష హెూదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానంటూ చిన్నపిల్లాడిలా జగన్ మారాం చేస్తున్నారని చురకలంటించారు. వైసిపి హయాంలో చంద్రబాబుకు అవమానం జరిగితే ఆయన ఒక్కరే వాకౌట్ చేశారని, లిక్కర్ స్కామ్‌పై నివేదిక వచ్చాక మాట్లాడతానని అనిత స్పష్టం చేశారు.

# రాష్ట్రం అంతా సౌభాగ్యంగా ఉండాలి

### ఈ తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ తో సుఖశాంతులు పెంపొందాలి

### మహిళలు సంపదతో ఆర్థికంగా ఎదగాలి

### హనుమకొండ వేయి స్తంభాల దేవాలయం వద్ద రాష్ట్ర స్థాయి బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవం లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

### ప్రారంభోత్సవ వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్క, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు





**హన్మకొండ, సెప్టెంబర్ 21:** ప్రకృతిలో లభించే తీరొక్క పూలతో తొమ్మిది రోజుల పాటు మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో గౌరమ్మను పూజిస్తారని, వారి పూజలు ఫల ప్రదమై రాష్ట్రంతో పాటు ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం తెలంగాణ సంగీత అకాడమీ ఆధ్వర్యంలో కాళోజి కళా క్షేత్రంలో కాకతీయ నృత్య ప్రదర్శనతో పాటు, వేయి స్తంభాల గుడి వద్ద బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవ కార్య క్రమాల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవ కార్యక్రమం పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలతో కలిసి ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండుగను మహిళలు ఎంతో శ్రద్ధతో పూజలు నిర్వహిస్తారని, గౌరమ్మను ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారు అన్నారు. ఈ బతుకమ్మ పండుగ తొమ్మిది రోజుల పలవంతం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో మహిళలంతా ఆర్థికంగా ఎదగడంతో పాటు శక్తివంతులుగా ఎదగాలని అన్నారు. అంతకుముందు హనుమకొండ బాల సముద్రంలోని కాళోజి కళా క్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని తెలియజేస్తూ తెలంగాణ సంగీత, నాటక అకాడమీ ఛైర్ పర్సన్ ఆచార్య అలేఖ్య పుంజాల ఆధ్వర్యంలో ప్రదర్శించిన నృత్య నాటకాన్ని డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు తిలకించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవం మన సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం గా ఉందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఆడపడుచులకు అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క స్వయంగా బతుకమ్మ పాటలు పాడుతూ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లాలో కలెక్టర్లు స్నేహ శబరీష్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# అమర వీరుల కుటుంబాలకు 25 వేల పెన్షన్ ఇవ్వాలి

**హైదరాబాద్, సెప్టెంబర్ 21:**

తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలను భవిష్యత్తు తరాలకు అందించడమే పెత్తర మాస రోజు అమరులకు బియ్యమిచ్చే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అభిప్రాయపడ్డారు. తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం. నరసయ్య అధ్యక్షతన గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు బియ్యమిచ్చే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో శ్రీకాంతాచారి ,యాదయ్య వంటి విద్యార్థుల బలిదానాల త్యాగఫలమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని అన్నారు. వారి త్యాగాలను, పోరాటాలను భవిష్యత్తు తరాలకు అందించడమే తమ ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు రూ. 25వేల పెన్షన్ ఇవ్వాలని, తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రక్రియను ప్రారంభించాలని ఈ సందర్భంగా కోదండరాం ప్రభుత్వానికి సూచించారు.తెలంగాణ మహిళలకు బతుకమ్మ శు భాకాంక్షలు తెలిపారు. తెలంగాణ బతుకు పోరాటమే బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి కార్మిక విభాగం కన్వీనర్ ఆకుల శ్రీనివాస్, బిసి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ జస్వంత్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్, ఆషప్ప, తెలంగాణ ఉద్యమకారులు ఆనందం ,బండి రమేష్, ఆర్టిసి జెఏసి లాలయ్య, జన సమితి నాయకులు భద్రగామ ఆంజనేయులు, హనుమంతు రెడ్డి, విజయ్ కుమార్, తిరుమల్, రవి కాంత్, బట్టల రామచందర్, బాలరాజు, జహీర్, మెరుగు శ్రీనివాస్ యాదవ్, జైపాల్ రెడ్డి, లక్ష్మణ్, సురేష్, రమేష్, హనుమంతు గౌడ్, మాణిక్యం, ఇస్మాయిల్, రసూల్, సుధాకర్, నాగభూషణం, యాదగిరి, కృష్ణ ,బల్వంతు ,రాజు, శేఖర్ మురళి అంజి తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు సాయం అందించడంలో ప్రభుత్వం విఫలం: హరీష్ రావు

(మొదటి పేజీ తరువాయి)

వెంటనే చేపట్టాలన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ ఎంఎల్ఎల అంశంపై కూడా ఆయన స్పందించారు. బహిరంగంగా పార్టీ కండువా మార్చుకుని పార్టీ మారడంలేదనడం సిగ్గుచేటు అని చురకలంటించారు. పార్టీ మారమని మారిన నేతలు చెబుతున్నారని, మారలేదని రేవంత్ చెప్పడం సరికాదన్నారు. తెలంగాణ దసరా, బతుకమ్మ పండుగులను ప్రజలు అంగరంగా వైభవంగా జరుపుకుంటున్నారని, బతుకమ్మ పండుగకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి హరీష్ రావు విజ్ఞప్తి చేశారు. పండుగ పూట గ్రామాల్లో చెత్త ఎత్తడానికి, ట్రాక్టర్లలో డీజిల్ పోయడానికి డబ్బులు లేవన్నారు.వానాకాలానికి ముందు నాలాలన్నీ క్లీన్ చేయాలని, గతంలో కెసిఆర్ నాయకత్వంలో తలసాని శ్రీనివాస్ యాదవ్, కేటీఆర్ హైదరాబాద్ నగరంలో నాలాలన్నీ క్లీన్ చేయించేవారని, రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రిగా ఉంటూ బస్తీలను పట్టించుకోవడం లేదని, నాలాలు క్లీన్ చేయకపోవడం వల్ల నాలాల నుండి వరద వచ్చిందన్నారు. ఈ వరదలతో ఇంట్లో ఉన్నటువంటి నిత్యావసర వస్తువులు కూడా కొట్టుకుపోయాయని, తినడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితి వచ్చిందని, రేవంత్ ప్రభుత్వం ఒక్క రూపాయి సహాయం కూడా వరద బాధితులకు చేయలేదని ధ్వజమెత్తారు. హైదరాబాద్ నగరంలో 8 మంది నాలాల్లో కొట్టుకుపోయి చనిపోయారని, ఆ చావులకు కారణం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం కాదా? అని హరీష్ రావు ప్రశ్నించారు.

## గాజులరామారంలో 275 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నాం: రంగానాథ్



**హైదరాబాద్ సెప్టెంబర్ 21:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలను తొలగిస్తున్నామని హైడ్రా కమిషనర్ రంగానాథ్ తెలిపారు. రెవెన్యూ అధికారులు, పోలీసుల సాయంతో ఆక్రమణలు తొలగించామని, రూ.13 వేల కోట్లకు పైగా విలువ ఉన్న 275 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నవారిలో రాజకీయ నేతలు, ఉన్నతాధికారులు ఉన్నారని వెల్లడించారు. 40 ఎకరాల్లో పేదలు నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని, అధికారులతో స్థానిక నేతలు కుమ్మక్కై పేదల స్థలాలు విక్రయించారని, ఆరు నెలల్లో ఐదుసార్లు స్థానికులతో హైడ్రా, రెవెన్యూ అధికారులు మాట్లాడారని, కబ్జాలను తొలగించి ప్రభుత్వ

## నాగార్జున సాగర్‌కు పోటెత్తిన వరద.. 26 గేట్లు ఎత్తివేత

**నల్లగొండ, సెప్టెంబర్ 21:** నల్లగొండ జిల్లాలోని నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. దీంతో ప్రాజెక్టు నిండు కుండలా మారింది. సాగర్ 26 గేట్లు ఎత్తి దిగువకు విడు దల చేశారు. దీంతో కృష్ణమ్మ ఆంధ్రా వైపు పరుగులు పెడుతు తోంది.సాగర్ జలాశయం ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 2,58,272 క్యూసె క్కులుగా ఉంది. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 587.40 అడుగులుగా ఉంది. సాగర్ పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు, ప్రస్తుత నీటి నిల్వ 305.74 టీఎంసీలుగా ఉంది.

## నా కుటుంబ నుంచి నన్ను దూరం చేసిన వాళ్లని వదలను: కవిత



**సిద్ధిపేట సెప్టెంబర్ 21:** చింతమడకలో బతుకమ్మ వేడుకలకు మాజీ ఎమ్మెల్సీ కవిత హాజరయ్యారు. ఈ వేడుకల్లో కవిత భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ఈ ఏడాది ప్రత్యేక పరిస్థితిలో ఇక్కడకు వచ్చాను అని అన్నారు. "ఉద్యమం మొదలయ్యాక కెసిఆర్ ఇక్కడికి మరొకరిని తెచ్చిపెట్టారు. కొందరు సిద్ధిపేట.. చింతమడక తమ సొంత ప్రాపర్టీలా వ్యవహరిస్తున్నారు. చింతమడక చిరుతపులులను కన్న నేల. రాజకీయంగా ఆంక్షలు పెడితే మళ్లీ ఇక్కడకు వస్తా. కెసిఆర్‌కు మచ్చ తెచ్చే పనులు కొందరు చేశారు.

TO-DAY TELANGANA

# దేవుడి దేవుడి సొమ్ము తిన్న పాపం ఊరికే పోదు




**తిరుపతి:** తిరుమల శ్రీవారి దగ్గర దొంగతనం చేసిన రవి కుమార్ బ్రతికి ఉన్నాడో, లేడో.. అని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కిరణ్ రాయల్ అనుమానం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో తిరుమల శ్రీవారి ఆలయంలోని పరకామణిలో దొంగతనం జరిగింది వాస్తవమే అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన (ఆదివారం) మీడియాతో మాట్లాడారు.. దేవుని డబ్బులు దొంగతనం చేసిన రవికుమార్ దగ్గరే డబ్బులు వసూలు చేసిన వారిని ఏమనాలి..? అని ప్రశ్నించారు. దేవుడి సొమ్ము ఎవరు తిన్న ఆ పాపం ఊరికే పోదని ఆయన పేర్కొన్నారు.రవికుమార్ బయటకు వస్తే అసలు బాగోతం బయటకు వస్తుందని కిరణ్ రాయల్ స్పష్టం చేశారు. దొంగతం చేసిన వ్యక్తి పశ్చాత్తాప పడితే వదిలేస్తారా..? అని నిలదీశారు. రవికుమార్ రూ. 100 కోట్లు కాదు రూ. 300 కోట్లు దొంగతనం చేశాడని ఆయన ఆరోపించారు. రవికుమార్ దోచేసిన మొత్తం డబ్బులు భూమన, జగన్, ధర్మారెడ్డిలకు అందాయని కీలక వ్యాఖ్యలు చేశారు. తప్పు చేసిన వ్యక్తికి మీరే శిక్షలు వేస్తే ఇంకా న్యాయస్థానం, చట్టాలు ఎందుకు అని నిలదీశారు. ఈ విషయంలో ఎస్ఐ నుంచి ఎస్పీ వరకు ముడుపులు ముట్టాయని ఆరోపించారు. త్వరలో అన్ని వాస్తవాలు బయటకి వస్తాయని కిరణ్ రాయల్ స్పష్టం చేశారు.

# తిరుమల కపిలతీర్థంలో తొక్కిసలాట ప్రచారం స్పందించిన టీటీడీ



**తిరుమల:** మహాలయ అమావాస్య సందర్భంగా తిరుమలలోని కపిల తీర్థానికి భక్తులు భారీగా పోటెత్తారు. కపిలతీర్థంలో పిండాలు, తర్పణాలు వదిలేందుకు ఆదివారం భారీగా భక్తులు తరలివచ్చారు. అయితే ఆలయంలోకి వెళ్లే మొదటి ఆర్చి వద్ద తొక్కిసలాట జరిగిందని ప్రచారం మొదలైంది. భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని సోషల్‌మీడి యాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో టీటీడీ స్పందించింది.తిరుమలలో తొక్కిసలాట అని, కపిలతీర్థంలో ఏర్పాట్లు సరిగ్గా లేవంటూ సోషల్‌మీడియాలో వస్తున్న వార్తలన్నీ అవాస్తవమని టీటీడీ తెలిపింది. మహాలయ అమావాస్య సందర్భంగా తిరుపతి కపిలతీర్థం ఆలయం బయట ప్రైవేటు వ్యక్తుల ఆధ్వర్యంలో పితృ తర్పణాల కార్యక్రమం జరగడం ఆనవాయితీగా వస్తోందని పేర్కొంది. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లతో పాటు పటిష్ట భద్రతా ఏర్పాటు చేసినట్లు తెలిపింది. తిరుమలకు ఏమాత్రం సంబంధం లేకపోయినా.. కపిలతీర్థంలో తొక్కిసలాట అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. దుష్ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది

# పోలవరమే కాదు నాగార్జునసాగర్ కూడా నేనే కట్టానని అంటాడేమో




**అమరావతి :** పోలవరం ప్రాజెక్టు విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మాజీ మంత్రి, వైసీపీ నేత బుగ్గన రాజేంద్రనాథ్ విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు ఆలస్యం కావడానికి ప్రధాన కారకుడు చంద్రబాబు అని మండిపడ్డారు. కుప్పం ప్రాంతానికి తానే నీళ్లు ఇచ్చానని చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు.పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు ధ్వంసం చేశారని బుగ్గన రాజేంద్రనాథ్ మండిపడ్డారు. చంద్రబాబుకి పోలవరంపై అవగాహన లోపం ఉందని అన్నారు. కాఫర్ డ్యాం పూర్తి చేయకుండా, డయాఫ్రమ్ వాల్ ఎలా కడతారని ఆయన ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు మొదలుపెట్టింది మేమే అని చంద్రబాబు అంటున్నారని బుగ్గన రాజేంద్రనాథ్ వ్యాఖ్యానించారు. ఆయనకు ఇంకేం చెబుతాం.. ఆయనకు చెప్పేవాళ్లే లేరని అన్నారు. పోలవరమే కాదు.. నాగార్జున సాగర్ కూడా నేనే కట్టానని చంద్రబాబు అనేటట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి, అన్ని అనుమతులు తీసుకొచ్చింది వైఎస్ఆర్ అని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే అన్ని పనులు కలిపి ఒకే టెండర్ పెట్టారని బుగ్గన రాజేంద్రనాథ్ తెలిపారు. కానీ మేమే పనులు మొదలుపెట్టామని చంద్రబాబు చెబుతున్నారని.. ఆయనకు ఏం చెబుతామని విమర్శించారు. కుడి కాలువకు సంబంధించిన భూసేకరణ 2004 నుంచి 2014 మధ్యలోనే పూర్తయ్యిందని తెలిపారు. దాదాపు 3.67లక్షల ఎకరాల భూమిని సేకరించారని పేర్కొన్నారు.పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు ధ్వంసం చేశారని బుగ్గన మండిపడ్డారు. పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం.. పోలవరం ప్రాజెక్టు కేంద్రం బాధ్యత అని తెలిపారు. కానీ ఆ ప్రాజెక్టును చేతుల్లోకి తీసుకుని చంద్రబాబు చారిత్రక తప్పిదం చేశారని అన్నారు. 2016లో అరుణ్ జైట్లీతో చంద్రబాబు చేసిన ఒప్పందం కారణంగా చాలా నష్టపోయామని తెలిపారు. చంద్రబాబు తప్పుడు విధానాల వల్ల చాలా నష్టపోయామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు కోసం వైఎస్ జగన్ అనేకసార్లు ఢిల్లీకి వెళ్లారని.. మూసిసేన ఫైల్‌ను మళ్లీ ఓపెన్ చేయించారని పేర్కొన్నారు. పోలవరంపై కనీసం అడిగే పరిస్థితుల్లో కూడా టీడీపీ కూటమి ప్రభుత్వం లేదని విమర్శించారు. వైసీపీ హయాంలో సాధించిన డబ్బులనే పోలవరం ప్రాజెక్టుకు ఇస్తున్నారని అన్నారు.


# శ్రీశైలంలో దసరా మహోత్సవాలు



**శ్రీశైలం:** శ్రీశైలమహాక్షేత్రంలో అక్టోబర్ 2వ తేదీ వరకు దసరా మహోత్సవాలు నిర్వహించనున్నారు. ఉత్సవాల్లో భాగంగా శ్రీస్వామి అమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ సంపూర్ణంగా జరిపించనున్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ అధికారులు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు శ్రీస్వామివారికి విశేష అర్చనలు, అమ్మవారికి ప్రత్యేకపూజలు, రుద్రయాగం, చండీయాగం, అమ్మవారి ఉత్సవమూర్తికి నవదుర్గ అలంకరణలు, స్వామిఅమ్మవార్లకు వివిధ వాహనసేవలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఉదయం 9.00 గంటలకు అమ్మవారి ఆలయ యాగశాల ప్రవేశంతో దసరా ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ప్రారంభ పూజలలో వేదస్వస్తి, ఉత్సవ సంకల్పం, గణపతి పూజ, పుణ్యాహవచనం, కంకణ పూజ, దీక్షాసంకల్పం, ఋత్విగ్వరణం, అఖండదీపస్థాపన, వాస్తుపూజ, మండపారాధన, చండీకలశ స్థాపనలు జరిపిస్తారు. ఉదయం 9.30 గంటల నుంచి స్వామివారి ఆలయంలో యాగశాల ప్రవేశం, చతుర్వేద పారాయణలు, శివసంకల్పం, గణపతి పూజ అఖండదీపస్థాపన, వాస్తుపూజ, శ్రీదేవికలశస్థాపన జరిపిస్తారు. ఉత్సవాలలో రుద్రపారాయణ, చండీపారాయణ, అమ్మవారికి శ్రీచక్రార్చన, విశేష కుంకుమార్చనలు, సువాసినీపూజ, కాళరాత్రిపూజ జరిపిస్తారు. లోకకల్యాణం కోసం ఉత్సవాలలో ప్రతీరోజు జపాలు, పారాయణలు, జరిపించనున్నారు.మహార్నవమి సందర్భంగా అక్టోబర్ 1వ తేదీన శ్రీస్వామి అమ్మవార్లకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. దసరా సందర్భంగా అక్టోబర్ 2వ తేదీ ఉదయం యాగపూర్ణాహుతి, కలశోద్వాసన, అవభృథం తదితర కార్యక్రమాలు జరిపించనున్నారు. సాయంకాలం జరిపే తెప్పోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి. ప్రతిరోజు నిర్వహించే ఆర్జిత సేవలైన స్వామివారి అభిషేకం, అమ్మవారి కుంకుమార్చన, కల్యాణోత్సవం యథావిధిగా జరుగుతాయి. అయితే గణపతి హోమం, చండీహోమం, రుద్ర హోమం, మృత్యుంజయ హోమం, లక్ష కుంకుమార్చన, నవావరణ పూజ, సువర్ణ పుష్పార్చన, ఉదయాస్తమాన సేవ, మాత్రం నిలిపివేశారు.

# సకల పాపహరణాలు సప్త తీర్థాలు

**తిరుమల:** 'తీర్థాల సన్నిధి యందు స్నానం సేయగనే పుణ్యములు పొంగునయా' అని తిరుమల కొండల్లోని పుణ్య తీర్థాల గురించి తాళ్లపాక అన్నమా చార్యులు ఓ కీర్తనలో చెబుతారు. శేషాచలం అంతా తీర్థాల మయం. ఈ కొండల్లో 66కోట్ల పుణ్యతీర్థాలు ఉన్నాయని బ్రహ్మపురాణం, స్కంధ పురాణం వెల్లడిస్తాయి. అందుకే స్వామి కొండలను తీర్థ సమూహం అని కూడా అంటారు. వీటిలో ధర్మ, జ్ఞాన, భక్తి, వైరాగ్య, ముక్తి ప్రసాదించే ఏడు తీర్థాలను ప్రత్యేకంగా పేర్కొంటారు. ఈ తీర్థాల్లో ఆయా పుణ్యగడియల్లో స్నానమాచరిస్తే సర్వపాపాలు తొలగి ముక్తి లభిస్తుందన్నది పురాణ వైశిష్ట్యం.శ్రీవారి దర్శనానికి వెళ్లే ముందు భక్తులు తిరుమల ఆలయం పక్కనే ఉత్తరదిక్కులో ఉండే పుష్కరిణలో స్నానమాచరించటం క్షేత్ర సంప్రదాయం. గోవిందుడి పుష్కరిణిలో స్నానమాచరిస్తే 364 తీర్థాల్లో స్నానమాచరించినంత పుణ్యం లభిస్తుందని భక్తుల విశ్వాసం. గరుత్మంతుడు వైకుంఠం నుంచి ఈ పుష్కరిణి తీసుకొచ్చి తిరుమలలో ఏర్పాటు చేసినట్లు పురాణపండితులు చెబుతారు. క్రీ.శ 1468లో సాళ్వ నరసింగరాయులు పుష్కరిణి మధ్యలోని నిరాళీ మండపాన్ని, క్రీ.శ 15వ శతాబ్దంలో తాళ్ళపాక వంశీయులు మెట్లను నిర్మించారు. స్వామి చక్రస్నానాలను ఇక్కడే నిర్వహిస్తారు. కుమారధారజితిరుమల ఆలయానికి 10 కిలోమీటర్ల దూరంలో ఈ తీర్థం ఉంది. మాఘ పౌర్ణమి రోజు ఇక్కడ స్నానం చేసినట్లయితే సంతానప్రాప్తి కలగటమే కాక సకల కార్యసిద్ధి కలుగుతుందని భక్తుల విశ్వాసం. పద్మ, వామన పురాణాల ప్రకారం దేవలోక సేనాధిపతి కుమారస్వామి, రాక్షసుడైన తారకాసురుని సంహారం తర్వాత శాపవిమోచనం కోసం ప్రయత్నిస్తాడు. శివుని సూచన మేరకు శేషాచల పర్వాతాల్లోని వృషాద్రిలో తపస్సు చేశాడు. అనంతరం ఈ తీర్థంలో స్నానమాచరించి శాపవిమోచనం పొందాడు. సాక్షాత్తు కుమారస్వామి స్నానం చేయడం వల్ల ఈ తీర్థానికి కుమారధార





అనే పేరు స్థిరపడిందంటారు. ఏటా కుంభమాసంలో ముఖానక్షత్రంతో కూడిన పౌర్ణమి రోజున టీటీడీ అర్చకబృందం తీర్థానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంది. భక్తులను ఆరోజు వేకువజాము నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అనుమతిస్తారు.తుంబురు తీర్థంఫాల్గుణ మాసంలో ఉత్తరఫల్గుణీ నక్షత్రంతో కూడిన పౌర్ణమిరోజు తుంబుర తీర్థ ముక్కోటిని నిర్వహిస్తారు. ఈ పర్వదినాన తీర్థస్థానం చేస్తే దానధర్మాలు చేసి స్వామిని దర్శించుకున్నారు. ఈ తీర్థంలో తుంబురు నారద మహర్షి తపస్సు చేసి తరించిన స్థలం. తుంబురుడు దీనిలో స్నానం చేసి విష్ణులోకం చేరాడట. కాబట్టి ఈ తీర్థంలో ఫాల్గుణ శుద్ధ పౌర్ణమిరోజు స్నానం చేసినట్లయితే భక్తి జ్ఞానాలు కలిగి సర్వపాపాలు నశిస్తాయి. తిరుమల నుంచి ఏడున్నర కిలోమీటర్ల దూరం దట్టమైన అడవిలో ఎత్తైయిన కొండకోనలను ఎక్కి, దిగుతూతీర్థానికి చేరుకోవాల్సి ఉంటుంది. ఏటా తుంబురు తీర్థముక్కోటి జరుగుతుందిరామకృష్ణతీర్థంతిరుమలకు ఆరు కిలోమీటర్ల దూరంలో ఈ తీర్థం ఉంటుంది. ప్రతీ ఏటా మకరమాసంలో ఈ తీర్థ ముక్కోటిని టీటీడీ నిర్వహిస్తుంది. పుష్యమి నక్షత్రంతో కూడిన పౌర్ణమిరోజున అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తారు. పూర్వం వేంకటాద్రిలో రామకృష్ణుడనే ఒక మహర్షి కఠోర తపస్సుతో స్వామి కృపను పొందాడట. అందుకే దీని పేరు రామకృష్ణ తీర్థంగా సార్థకమైందని ప్రతీతి.తిరుమల నుంచి 3.5 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఎప్పుడూ కిటకిటలాడుతూ ఉంటుంది. ఆకాశరాజు తన కుమార్తె పద్మావతీదేవికి వేంకటేశ్వరస్వామితో వివాహం జరిపించే సందర్భంలో గంగను స్మరించి కన్యాదానం చేశారని స్కంద పురాణం తెలుపుతోంది. ఆకాశరాజు గంగను భూమికి రిప్పించిన ప్రదేశం కావడంతో దీనికి ఆకాశగంగ అనే పేరు వచ్చిందంటారు.పాపవినాశనంఈ తీర్థంలో స్నానమాచరిస్తే పాపాలు తొలగి అభీష్టాలు నెరవేరతాయని ప్రతీతి. అందుకే పాపవినాశనం అని పేరు వచ్చింది. పూర్వంఈ తీర్థంలో జలధార ఉధృతంగా ఉండేది. 1989లో తిరుమల నీటి అవసరాల కోసం ఆనకట్ట కట్టారు. నీటి నిల్వ వల్ల ఆ తీర్థానికి వేళ్లేందుకు వీలు లేకపోవడంతో టీటీడీ కృత్రిమ తీర్థం నిర్మించి పుణ్యజలాన్ని భక్తులకు అందిస్తోంది. ఇక్కడ గంగాభవానీ, ఆంజనేయస్వామి వారి విగ్రహాలు ఉన్నాయి. తిరుమలకు 7.3 కిలో మీటర్ల దూరంలో ఉన్న ఈ తీర్థానికి వాహ నాల్లోనే చేరుకోవచ్చు.పాండవ తీర్థంకురుక్షేత్ర సంగ్రామం సమాప్తం అయిన తరువాత పాండవులు బ్రహ్మహత్యా పాపాలు పోగొట్టుకోవడానికి ఈ తీర్థంలో స్నానం చేసి క్షేత్రపాలకుని పూజించి శ్రీనివాసుని దర్శించుకున్నారట. పాండవులు స్నానం చేసిన చోటు కావడంతో దీనికి పాండవ తీర్థం అనే పేరు వచ్చింది.

# వైసీపీ ఎమ్మెల్యేలు రాజీనామా చేసిన నష్టమేమి లేదు.




**ప్రకాశం:** అసెంబ్లీకి వెళ్లి అధ్యక్షా అనాలని అందరికీ కల ఉంటుంది. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పుణ్యమా.. అని ఆ కల నెరవేరకుండా.. వైసీపీ ఎమ్మెల్యేలను దురదృష్టం వెంటాడుతుందని హోమ్ మినిస్టర్ అనిత ఎద్దేవా చేశారు. అసెంబ్లీకి వెళ్ళే అవకాశం ఎమ్మెల్యేలకు జగన్ ఇవ్వకపోవడం దురదృష్టమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు చర్చించడానికి అసెంబ్లీ ఒక మంచి వేదికని సూచించారు. జగన్‌కి ప్రతిపక్ష హోదా స్పీకర్ ఇచ్చేది కాదని గుర్తు చేశారు. ప్రతిపక్ష హోదా ప్రజలు ఇవ్వాలని హితవు పలికారు. ప్రతిపక్ష హోదా ఇచ్చే సీట్లు రాలేదు కాబట్టి పులివెందుల ఎమ్మెల్యేగా జగన్ అసెంబ్లీకి రావాలని ఆమె డిమాండ్ చేశారు.ప్రతిపక్ష హోదా కావాలని చిన్నపిల్లాడిలా జగన్ మారాం చేస్తున్నారని అనిత ఆరోపించారు. ప్రతిపక్ష హోదా అనేది చాక్లెటో, బిస్కెటో కాదని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో అసెంబ్లీలో సీఎం చంద్రబాబుని అవమానిస్తే ఆయన వాకౌట్ చేసి వెళ్లిపోయారని గుర్తు చేశారు. కానీ టీడీపీ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి వెళ్లొద్దని చంద్రబాబు చెప్పలేదని పేర్కొన్నారు. తమ ఎమ్మెల్యేలు గత ప్రభుత్వంలో ప్రజల తరఫున అసెంబ్లీకి వచ్చి పోరాటం చేశారని ధీమా వ్యక్తం చేశారు.జగన్ అసెంబ్లీకి రాకపోతే మిగిలిన వైసీపీ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి పంపాలని హోమ్ మంత్రి అనిత డిమాండ్ చేశారు. జగన్ రాకపోతే అసెంబ్లీ ఆగదని తెలిపారు. 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు రాజీనామా చేసి వెళ్తే నష్టమేమీ లేదని కీలక వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ స్కామ్‌పై విచారణ జరుగుతుందని.. విచారణ పూర్తయిన లిక్కర్ స్కామ్‌పైమాట్లాడుతామనిఅనిత వెల్లడించారు.

# ఆర్డీటీ సేవలపై మంత్రి నారా లోకేష్ క్లారిటీ



**అమరావతి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆర్డీటీ సేవలపై క్లారిటీ ఇచ్చారు. రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ మాంఛో ఫెర్రర్ నిర్వాహకులతో (ఆదివారం) ఉండవల్లిలోని తన నివాసంలో భేటీ అయ్యారు మంత్రి నారా లోకేష్. ఈ సందర్భంగా ఆర్డీటీ సేవలపై కీలక ప్రకటన చేశారు. ఆర్డీటీ సేవలు కొనసాగుతాయని స్పష్టం చేశారు మంత్రి నారా లోకేష్‌కేంద్రం ప్రభుత్వంతో ఆర్డీటీసేవల గురించి మాట్లాడుతున్నామని వివరించారు. ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు.కేంద్రం ప్రభుత్వంతో ఆర్డీటీ సేవల గురించి మాట్లాడుతున్నామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపింది ఆర్డీటీ అని ఉద్ఘాటించారు. మానవత్వానికి చిరునామా మాంఛో ఫెర్రర్ అని మంత్రి నారా లోకేష్ ప్రశంసించారు పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపింది ఆర్డీటీ అని ఉద్ఘాటించారు. మానవత్వానికి చిరునామా మాంఛో ఫెర్రర్ అని ప్రశంసించారు. ఆర్డీటీ అంటే ఒక స్వచ్ఛంద సంస్థ కాదని... లక్షలాది మంది పేదల బతుకుల్లో వెలుగు నింపిన ఆశాకిరణమని నొక్కిచెప్పారు. ఆర్డీటీవంటి మానవతా సంస్థకు తాత్కాలికంగా ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. వాటిని శాశ్వతంగా పరిష్కరించి ఆర్డీటీ సేవలు నిరంతరాయంగా ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు.

# జగన్‌తోపాటు పార్టీ ఎమ్మెల్యేలకు కీలక సూచన



**అమరావతి, సెప్టెంబర్ 21:** ఎమ్మెల్యేగా ఎన్నికై.. అసెంబ్లీకి హాజరు కాకుండా వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అనుసరిస్తున్న వైఖరిపై టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు మండిపడ్డారు. ఆదివారం అమరావతిలో యనమల రామకృష్ణుడు విలేకర్లతో మాట్లాడుతూ.. వైఎస్ జగన్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేసి.. అసెంబ్లీని బహిష్కరిస్తామనడం ముమ్మాటికి అనర్హత పరిధిలోకి వస్తుందని స్పష్టం చేశారు. అనర్హత వేయడంతోపాటు తదుపరి ఎన్నికల్లో ఇలాంటి వారు పోటీ చేయవచ్చా? లేదో? అనే విషయం సైతం న్యాయస్థానం తేల్చాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యేలు వరుసగా 60 రోజులపాటు సభకు హాజరు కాకుంటే.. వారిపై అనర్హత వేటు వేయవచ్చని రాజ్యాంగ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయన్నారు.ఈ నిబంధన వైఎస్ జగన్‌తోపాటు ఆయన ఎమ్మెల్యేలకు అర్థం కాకుంటే.. వాళ్ల న్యాయమూర్తిని అడిగి తెలుసుకోవాలంటూ సూచించారు. ఇక అనర్హత వేటు నిబంధన ఏమిటంటూ వైఎస్ జగన్ అడగటం హాస్యాస్పదంగా ఉందని యనమల రామకృష్ణుడు వ్యంగ్యంగా అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 188, 190(4) చదివితే.. నిబంధనలు అర్థమవుతాయంటూ వైఎస్ జగన్‌కు యనమల రామకృష్ణుడు సూచించారు. రాజ్యాంగ నిబంధనలు చదువుకుని.. వాటి సారాంశం అర్థం చేసుకుంటే.. ఈ తరహా సందేహాలు రావంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు యనమల రామకృష్ణుడు హితవు పలికారు.2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమిలోని పార్టీలకు ఆంధ్రప్రదేశ్ ఓటరు పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అయితే ఈ ఎన్నికల్లో 11 స్థానాలకు వైసీపీ పరిమితమైంది. దీంతో ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా సైతం దక్కలేదు. ఈ నేపథ్యంలో తనకు ప్రతిపక్ష నాయకుడి హోదా కేటాయించాలని.. అలా అయితేనే అసెంబ్లీకి హాజరవుతానంటూ స్పీకర్ సిహెచ్ అయ్యన్నపాత్రడికి వైఎస్ జగన్ లేఖ రాశారు. అసెంబ్లీ నిబంధనలకు అనుగుణంగా ఈ హోదా వస్తుందంటూ వైఎస్ జగన్‌కు స్పీకర్ స్పష్టం చేశారు. దాంతో ఈ అంశంపై ఏపీ హైకోర్టును వైఎస్ జగన్ ఆశ్రయించారు.అదీకాక.. వైఎస్ జగన్‌తోపాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలు.. అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత అటు వైపు వాళ్లు వెళ్లలేదు. ఇక వైసీపీ అధినేతతోపాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరు కావాలంటూ అధికార పక్షం నేతలు సూచిస్తున్నారు. కానీ ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఎవరూ.. అసెంబ్లీకి హాజరుకావడం లేదు. దీంతో వారిపై అనర్హత వేటు వేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టనుందనే చర్చ అయితే వాడి వేడిగా సాగుతోంది.

# అది రుజువైతే నా తల నరుక్కుంటా టీటీడీ పరకామణి అక్రమాలపై భూమన సంచలన వ్యాఖ్యలు




టీటీడీలోని పరకామణిలో అక్రమాల ఆరోపణలపై వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో పరకామణిలో అవకతవకలు జరిగాయని మంత్రి నారా లోకేశ్, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అసత్య ఆరోపణలు చేస్తున్నారని భూమన మండిపడ్డారు. జ్ఞాన శూన్య మూరే?శ్ లోకేశ్ అని, భక్తి లేని రసరాయుడు బీఆర్ నాయుడు అని ఎద్దేవా చేశారు. దమ్ము, ధైర్యం ఉంటే ఈ కేసును సీఐడీతో కాకుండా సీబీఐతో విచారణ జరిపించాలని సవాలు విసిరారు. తాను టీటీడీ చైర్మన్‌గా ఉన్న సమయంలో పరకామణిలో అక్రమాలు జరిగినట్లు రుజువైతే అలిపిరి వద్ద తల నరక్కుంటానని వ్యాఖ్యానించారు తిరుమలను ఎన్డీయే ప్రభుత్వం రాజకీయ అడ్డాగా మార్చిందని భూమన విమర్శించారు. 2023లో రవి కుమార్ అనే ఉద్యోగి పరకామణిలో 800డాలర్లు చోరీ చేస్తూ దొరికాడని.. 20 ఏండ్లుగా అతను పరకామణిలో దొంగతనం చేస్తున్నట్లు గుర్తించి వైసీపీ ప్రభుత్వం పట్టుకుందని తెలిపారు. రవికుమార్‌ను పరిహారంగా తమకు ఉన్న వంద కోట్లకు పైగా ఆస్తులను టీటీడీకి కానుకగా ఇచ్చారని వెల్లడించారు. ఆ ఆస్తులను టీటీడీ బోర్డులో తీర్మానం చేశారని కూడా చెప్పుకొచ్చారు.రవికుమార్ అనే దొంగను చంద్రబాబు ప్రభుత్వం పట్టుకుందా? అని భూమన ప్రశ్నించారు. ఎవరైనా కొట్టేయాలని అనుకునేవారు దొంగను పట్టుకుంటారా అని నిలదీశారు. ఈ ఘటన జరిగిన సమయంలో తాను చైర్మన్ కాదని.. విజిలెన్స్ వాళ్లను బెదిరించి, ఆ సీసీటీవీ వీడియోలను బయటపెట్టారని తెలిపారు. చంద్రబాబు బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. దమ్ముంటే గతంలో విచారణ జరిపిన విజిలెన్స్ నివేదికను ఇప్పుడు బయటపెట్టాలన్నారు. రవికుమార్‌కు తమిళనాడు, కర్ణాటక, తెలంగాణలో కూడా ఆస్తులు ఉన్నాయని తెలిపారు. మా బినామీలకు ఆస్తులు రాసిచ్చి ఉంటే.. సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు

TO-DAY TELANGANA News Channel
టుడే తెలంగాణ

# దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ సిద్ధంగా ఉండాలని పోల్ అధికారులకు ఈసీ ఆదేశం

**న్యూఢిల్లీ:** బిహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తరహాలోనే దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ చేపట్టేందుకు ఎన్నికల కమిషన్ సమాయత్తమవుతోంది. ఇందుకోసం సెప్టెంబర్ 30వ తేదీలోగా సన్నద్ధం కావాలని అన్ని రాష్ట్రాల ఎన్నికల అధికారులకు ఈసీ ఆదేశాలిచ్చింది. ఓటర్ లిస్ట్ క్లీనప్ ఎక్సర్‌సైజ్‌ను అక్టోబర్-నవంబర్ నాటికి ప్రారంభించనున్నట్టు సంకేతాలిచ్చింది. ఈసీ వర్గాల సమాచారం ప్రకారం, రాష్ట్రాల చీఫ్ ఎలక్టోరల్ అధికారులతో న్యూఢిల్లీలో ఈసీ ఇటీవల సమావేశం నిర్వహించింది. రాబోయే 10-15 రోజుల్లో ఎస్ఐఆర్ రోల్ అవుట్‌కు సిద్ధంగా ఉండాలని ఈసీ ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఆదేశాలిచ్చారు. ఈసీ వర్గాల సమాచారం ప్రకారం, రాష్ట్రాల చీఫ్ ఎలక్టోరల్ అధికారులతో (%జజూం%) న్యూఢిల్లీలో ఈసీ ఇటీవల సమావేశం నిర్వహించింది. రాబోయే 10-




15 రోజుల్లో ఎస్ఐఆర్ రోల్‌అవుట్‌కు సిద్ధంగా ఉండాలని ఈసీ ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఆదేశాలిచ్చారు. లాంఛనంగా సెప్టెంబర్ 30వ తేదీని చివరితేదీగా నిర్ణయించారు. చివరిసారిగా నిర్వహించిన ఎస్ఐఆర్ ఓటర్ లిస్ట్‌ను సిద్ధంగా ఉంచాలని ఈసీ ఆదేశాలిచ్చింది. గత ఎస్ఐఆర్ తర్వాత ఓటర్ల జాబితాలను పలు రాష్ట్రాల సీఈఓలు ఇప్పటికే తమ వెబ్‌సైట్‌లో ఉంచారు. న్యూఢిల్లీలో చివరిసారిగా 2008లో ఎస్ఐఆర్ నిరహించారు. ఉత్తరాఖండ్‌లో 2006లో చివరిసారిగా ఎస్ఐఆర్ నిర్వహించారు. చాలా రాష్ట్రాల్లో చివరిసారి ఎస్ఐఆర్ 2002-2004 మధ్య జరిగింది. బిహార్ తర్వాత దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహించనన్నట్టు ఈసీ ఇటీవల ప్రకటించింది. 2026లో అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. పుట్టినస్థలం రికార్డులను పరిశీలించి అక్రమ విదేశీ వలసదారులను జాబితా నుంచి తప్పించడం ఎస్ఐఆర్ ప్రధాన లక్ష్యంగా ఉంది.

# బిహార్‌లో ఇండి కూటమి సీఎం అభ్యర్థి అతనే


**బిహార్:** బిహార్‌లో ఇండి కూటమి సీఎం అభ్యర్థిపై సస్పెన్స్ తొలగిపోయింది. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌నే సీఎం అభ్యర్థి అని కాంగ్రెస్ నేతలు ప్రకటించారు. చాలా రోజుల నుంచి ఈవిషయంపై ఏకాభిప్రాయం కుదరలేదు. ఎన్నికల ఫలితాల తరువాతే సీఎం ఎవరో తేలుతుందని ఇన్నాళ్లు చెప్పిన కాంగ్రెస్ నేతలు మనస్సు మార్చుకున్నారు. తేజస్వి యాదవ్ సీఎం అభ్యర్థిత్వంపై ఎలాంటి అభ్యంతరం లేదని బిహార్ కాంగ్రెస్ ప్రకటించింది. ప్రస్తుతం బిహార్ అధికార్ యాత్రలో ఉన్నారు తేజస్వి యాదవ్. ఐదు రోజుల పాటు ఈ యాత్ర కొనసాగింది. జెహానాబాద్ , నలందా , పాట్నా , బెగూసరాయ్ లాంటి జిల్లాల్లో పర్యటించారు తేజస్వి. సీఎం నితీష్‌కు పట్టున్న జిల్లాల్లో పర్యటించారు. గతంలో రాహుల్ ఓట్ అధికార్ యాత్రలో తేజస్వి



కూడా పాల్గొన్నారు. ఆ యాత్రతో కాంగ్రెస్‌కు మైలేజ్ వచ్చిందన్న భావనలో ఉన్న తేజస్వి యాదవ్ ఒంటరిగా యాత్ర చేపట్టారు. అవసరమైతే అన్ని స్థానాల్లో పోటీ చేయడానికి ఆర్జేడీ సిద్ధంగా ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్‌ను కలవరపెట్టాయి. దీంతో బిహార్ కాంగ్రెస్ నేతల డ్యామేజ్ కంట్రోల్ చేపట్టారు. ఇండి కూటమి సీఎం అభ్యర్థిగా తేజస్వి యాదవ్ ఉంటారని ప్రకటన విడుదల చేశారు. దీంతో కూటమిలో సీఎం అభ్యర్థి రచ్చకు ఫుల్‌స్టాప్ పెట్టినట్టే భావించవచ్చు. తేజస్వి యాదవ్ చేపట్టిన బిహార్ అధికార్ యాత్ర కాంగ్రెస్ హైకమండ్ పై తీవ్ర ఒత్తిడిని పెంచినట్టు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. అటు ఎన్డీఏ కూటమి సీఎం అభ్యర్థిగా నితీష్‌కుమారే ఉంటారని బీజేపీ నేతలు ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. త్వరలో బిహార్ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుంది. గెలుపుపై అటు ఎన్డీఏ , ఇటు ఇండి కూటమి నేతలు ధీమాతో ఉన్నారు. అయితే తేజస్వి యాదవ్ మాత్రం తన పంతాన్ని ఇప్పటికే నెగ్గించుకున్నారు.

# డిప్యూటీ సీఎం అకౌంట్ హ్యాక్ పాకిస్తాన్, టర్కీ జెండాలతో పోస్ట్ వైరల్

**మహారాష్ట్ర :** మహారాష్ట్ర నుంచి ఓ షాకింగ్ వార్త వెలుగులోకి వచ్చింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఖాతా ఈరోజు ఉదయం హ్యాక్ అయ్యింది. ఆ క్రమంలో హ్యాకర్లు ఈ ఖాతా నుంచి పాకిస్తాన్, టర్కీ జెండాలతో కూడిన చిత్రాలను పోస్ట్ చేసి సంచలనం సృష్టించారు. ఈ పోస్ట్‌లు చూసిన నెటిజన్లు ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. ఇవి చూసిన మరికొంత మంది ఒక్కసారిగా చర్చించడం మొదలుపెట్టారు. డిప్యూటీ సీఎం ఖాతా హ్యాక్ కావడం, అది కూడా ఇతర దేశాల జెండాలను పోస్ట్ చేయడం అనేక మందిని ఆశ్చర్యంలో ముంచెత్తింది. ఈ పోస్ట్‌లు కొద్ది సేపట్లోనే సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఖాతా తిరిగి స్వాధీనంఈ హ్యాకింగ్ సమాచారం అందుకున్న కొద్ది సేపటికే, షిండే టెక్నికల్ బృందం వెంటనే రంగంలోకి దిగింది. అనధికారికంగా పోస్ట్ చేసిన అన్ని పోస్ట్‌లను తొలగించింది. షిండే ఖాతాను సురక్షితంగా తిరిగి స్వాధీనం చేసుకుంది.




ఇప్పుడు ఆ ఖాతా మళ్లీ సాధారణ స్థితిలో కొనసాగుతోంది. టెక్నికల్ బృందం ఈ ఘటనపై దృష్టి సారించి, మరిన్ని భద్రతా చర్యలు తీసుకుంటోంది. పెరుగుతున్న ముప్పుఈ ఘటన దేశంలో సైబర్ నేరాలు ఎంత వేగంగా పెరుగుతున్నాయో స్పష్టం చేస్తోంది. డిజిటల్ లావాదేవీల పెరుగుదల, ఇంటర్నెట్ వినియోగం పెరగడం, ఏఐ వాడకం, సైబర్ దాడులకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. ఈ దాడుల వల్ల ప్రతి ఏటా దేశం భారీగా నష్టపోతుంది. హ్యాకర్లు ఇలాంటి దాడులతో గందరగోళం సృష్టించడమే కాక, సమాజంలో భ యాందోళనలను కూడా సృష్టిస్తున్నారు. ప్రభుత్వం చర్యలుప్రభుత్వం సైబర్ నేరాలను అరికట్టడానికి అనేక చర్యలు తీసుకుంటోంది. సైబర్ సెక్యూరిటీ విభాగాలను సైతం బలోపేతం చేస్తోంది. కొత్త టెక్నాలజీలను ఉపయోగిస్తూ హ్యాకింగ్‌ను నిరోధించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయినప్పటికీ ప్రజల్లో సైబర్ సెక్యూరిటీపై అవగాహన పెంచడం చాలా ముఖ్యం. సోషల్ మీడియా ఖాతాలను సురక్షితంగా ఉంచడానికి బలమైన పాస్‌వర్డ్‌లు, టూ-ఫాక్టర్ ఆథంటికేషన్ వంటి భద్రతా చర్యలను అనుసరించాలని టెక్ వర్గాలు సూచిస్తున్నాయి.

# కశ్మీర్‌పై మళ్లీ విషం కక్కిన షెహబాజ్

**లండన్:** పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ మరోసారి కశ్మీర్ అంశంపై విషం కక్కారు. కశ్మీర్ సమస్య పరిష్కారమైతేనే భారత్-పాక్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు సాధారణ స్థితికి వస్తాయని అన్నారు. కశ్మీర్ సమస్యను గాజాలో పరిస్థితితో పోల్చే ప్రయత్నం చేశారు. లండన్‌లో ఓవర్సీస్ పాకిస్థాన్ కమ్యూనిటీని ఉద్దేశించి షెహబాజ్ మాట్లాడుతూ ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇరుప్రాంతాల్లో శాంతి స్థాపనకు భారత్ చొరవ చూపాల్సి ఉంటుందని అన్నారు.'భారత్, పాక్ ఇరుగుపొరుగు దేశాలు. కలిసి మెలిసి జీవనం సాగించాల్సి ఉంటుంది. అయితే కశ్మీర్ అంశం పరిష్కారమయ్యేంత వరకూ ఇరుదేశాల సంబంధాల్లో సాధారణ పరిస్థితి నెలకొనడం సాధ్యం కాదు. కశ్మీర్ ప్రజల రక్తం వృథా కారాదు' అని షెహబాజ్ అన్నారు. కశ్మీర్ అంశం పరిష్కారం కాకుండా ఇరుదేశాల మధ్య



సత్ససంబంధాలు నెలకొల్పవచ్చని ఎవరైనా నమ్మితే వాళ్లు 'ఫూల్స్ ప్యారడైజ్'లో విహరిస్తున్నట్టేనని పేర్కొన్నారు. నాలుగు యుద్ధాలు చేశాం..కశ్మీర్ సమస్యపై నాలుగు యుద్ధాలు చేశామని, ఇందుకోసం లక్షలాది డాలర్లు ధారపోసామని, ఆ నిధులను పాకిస్థాన్ ప్రజల అభివృద్ధి, అభ్యున్నతికి ఉపయోగించి ఉండొచ్చని వ్యాఖ్యానించారు. పొరుగుదేశానికి సహకరించడానికి బదులు పోరాట వైఖరినే ఇండియా ప్రదర్శిస్తోందని తప్పుపట్టారు. 'ఇప్పుడు నిర్ణయం తీసుకోవాల్సింది మనమే. మనం శాంతిగా జీవనం సాగించాలా, పోరాటం కొనసాగించాలా?. అయితే పరస్పర ప్రేమ, పరస్పర గౌరవంతో జీవించాలన్నదే మన అభిమతం' అని షెహబాజ్ అన్నారు. కశ్మీర్ అంశంపై మాట్లాడుతూనే గాజాలో ఇజ్రాయెల్-హమాస్ యుద్ధాన్ని షెహబాజ్ ప్రస్తావించారు. 'గాజాలో 64,000 మంది ప్రజలు ప్రాణత్యాగాలు చేశారు. వారికి ఆహారం, నిత్యావసరాలు నిలిచిపోయాయి. కనీసం బతుకుతెరువు కోసం సంపాదించుకునే వీలు కూడా వారికి లేదు' అని అన్నారు.

# ఏడు యుద్ధాలను ఆపాను, నాకు నోబెల్ ఇవ్వాల్సిందే: ట్రంప్

**అమెరికా:** వాణిజ్యంతో భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని నిలువరించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పాత పాట పాడారు. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాక ఏడు యుద్ధాలను ఆపినందుకు తనకు నోబెల్ శాంతి బహుమతి రావాలన్నారు. న్యూయార్క్‌లో కార్నర్ ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాంకుడు ఇచ్చిన విందులో పాల్గొన్న ట్రంప్ 60 శాతం యుద్ధాలను వాణిజ్యంతోనే ఆపానని చెప్పారు. ఇండియా-పాక్ యుద్ధాన్ని ఆపేశా!'నేను సుదీర్ఘ చర్చలు జరిపిన తరువాత భారత్?, పాకిస్థాన్?లు తక్షణం, పూర్తి కాల్పుల విరమణకు అంగీకరించాయి' అని ట్రంప్ మే 10న మొదటిసారి ప్రకటించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 40 సార్లు ఆయన ఇదే పాట మళ్లీ మళ్లీ పాడుతూనే ఉన్నారు. అయితే ట్రంప్ వాదనలను భారత్? తోసిపుచ్చింది. భారత్?, పాక్ ఉద్రిక్తతలను నివారించడంలో మూడో పక్షం (ట్రంప్?) పాత్ర లేదని తేల్చిచెప్పింది."ప్రపంచ వేదికపై మేము ఎన్నో గొప్ప పనులు చేస్తున్నాం. శాంతి ఒప్పందాలను కుదిరేలా చేస్తున్నాం. అనేక యుద్ధాలను ఆపేస్తున్నాం. ముఖ్యంగా భారత్?-పాక్ ఉద్రిక్తతలను, థాయిలాండ్?-కాంబోడియా, ఆర్మేనియా-అజర్?బైజాన్?, కొసావో-సెర్బియా, ఇజ్రాయెల్?-ఇరాన్?, ఈజిప్ట్?-ఇథియోపియా, రువాండా-కాంగో యుద్ధాలను ఆపాము."- డొనాల్డ్ ట్రంప్, అమెరికా అధ్యక్షుడు"ముఖ్యంగా భారత్?-పాక్?లను తీసుకోండి. ఆ రెండూ అణ్వాయుధాలు కలిగిన దేశాలు. అయితే ఆ ఇరుదేశాల నాయకులపై నాకు చాలా గౌరవం ఉంది. కానీ యుద్ధం ఆపకపోతే అమెరికా వారితో వాణిజ్యం చేయదని తేల్చిచెప్పాను. దీంతో వాళ్లు తక్షణం కాల్పుల విరమణకు ఒప్పుకున్నారు. ఈ



విధంగా నేను వాణిజ్యాన్ని అడ్డం పెట్టుకొని ప్రపంచవ్యాప్తంగా 7 పెద్ద యుద్ధాలను ఆపాను. వాటిలో 60 శాతం ఉద్రిక్తతలు అమెరికా వాణిజ్య ఒప్పందాలు చేసుకోదేమోననే భయంతోనే ఆగిపోయాయి."- డొనాల్డ్ ట్రంప్, అమెరికా అధ్యక్షుడుఆపరేషన్ సిందూర్‌జమ్మూకశ్మీర్?లోని పహల్గాంలోకి ఏప్రిల్? 22న పాక్? ఉగ్రవాదులు చొరబడి హిందూ పురుషులే లక్ష్యంగా కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. ఉగ్రవాదులు సృష్టించిన ఈ మారణహోమంలో 26 మంది అమాయకులు మరణించారు. దీనికి ప్రతీకారంగా భారత్? మే 7న ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది. పాక్?, పీవోకేల్లోని ఉగ్రస్థావరాలను, ఉగ్రవాదులను మట్టుబెట్టింది. దీనితో పాక్? నేరుగా భారత్?పై దాడులకు తెగబడింది. నాలుగు రోజులపాటు ఇరుదేశాల మధ్య భీకరమైన రీతిలో క్షిపణులు, డ్రోన్?ల దాడులు జరిగాయి. చివరికి పాక్? కాల్పుల విరమణ చేసుకుందామని కాళ్లబేరానికి రావడంతో మే 10న భారత్? అందుకు అంగీకరించింది. భారత్?-పాక్ సైన్యాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలయరీ ఆపరేషన్స్? మధ్య ప్రత్యక్ష చర్చల తర్వాత కాల్పుల విరమణకు ఇరుదేశాలు ఒక అవగాహనకు వచ్చాయి. అంతేతప్ప ఏ ఇతర దేశాల నాయకుడు (డొనాల్డ్ ట్రంప్?) ఆపరేషన్ సిందూర్ ఆపమని భారతదేశాన్ని అడగలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత పార్లమెం ట్?లో చెప్పారు. ?భారత విదేశాంగ మంత్రి ఎస్?.జైశంకర్? కూడా భారత్?-పాక్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంలో మూడో పక్షం జోక్యం లేదని తేల్చిచెప్పారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపగలిగితే-నోబెల్ గ్యారెంటీ!"రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపగలిగితే, నాకు నోబెల్ శాంతి బహుమతి కచ్చితంగా వస్తుందని చాలా మంది చెప్పారు. అది సరే కానీ, మిగతా ఏడు యుద్ధాల సంగతేంటి? నేను ఇప్పటి వరకు ఏడు యుద్ధాలను ఆపాను. అందుకైనా నాకు నోబెల్ ఇవ్వాలి కదా! పుతిన్‌తో మంచి సంబంధాలు ఉండటంతో రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని సులభంగా నిలువరించవచ్చని మొదట్లో భావించాను. అయితే అది చాలా సంక్లిష్టంగా ఉంది. కానీ ఏదో ఒక రీతిలో రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగిస్తానని నేను భావిస్తున్నాను" అని ట్రంప్ అన్నారు.

# సరిహద్దుల్లో పాకిస్థాన్ కవ్వింపు తిప్పికొట్టిన భారత్



**జమ్ముకశ్మీర్ :** సరిహద్దుల్లో పాకిస్థాన్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడింది. ఆపరేషన్ సింధూర్ తర్వాత నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ కవ్వింపులకు పాల్పడటం ఇదే తొలిసారి. శనివారం సాయంత్రం జమ్ముకశ్మీర్ లోని కుప్వారా జిల్లాలో నౌగామ్ సెక్టార్ దగ్గర భారత్ పాకిస్థాన్ బలగాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. శనివారం సాయంత్రం ఎల్‌వోసీ వెంబడి పాకిస్థాన్ బలగాలు భారత స్థావరాలపై నాలుగు రౌండ్ల కాల్పులు జరిపాయని అధికారులు తెలిపారు. ఆ కాల్పులను భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టినట్లు భద్రతా బలగాలు వెల్లడించాయి. దాదాపు ఒక గంటపాటు కొనసాగిన కాల్పుల్లో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని చెప్పాయి. అయితే ఆ ఘటనకు సంబంధించి భారత సైన్యం ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.

# అస్సాం రైఫిల్స్ కాన్వాయ్‌పై కాల్పులు

**ఇంఫాల్:** మణిపూర్‌లో అస్సాం రైఫిల్స్ కాన్వాయ్‌పై దాడి జరిగింది. ఒక వాహనంలో ఉన్న వ్యక్తులు భద్రతా సిబ్బంది కాన్వాయ్‌పై కాల్పులు జరిపారు. ఈ దాడిలో ఇద్దరు జవాన్లు మరణించారు. మరో ఐదుగురు గాయపడ్డారు. ఇటీవల ప్రధాని మోదీ మణిపూర్‌లో పర్యటించిన రోడ్డు మార్గంలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం సాయంత్రం 5.50 గంటల సమయంలో



ఇంఫాల్ శివారులోని జాతీయ రహదారి పై వెళ్తున్న అస్సాం రైఫిల్స్ కాన్వాయ్‌పై మెరుపు దాడి జరిగింది. ఒక వ్యాన్‌లో వచ్చిన వ్యక్తులు గన్స్‌తో కాల్పులు జరిపి పారిపోయారు. అస్సాం రైఫిల్స్‌కు చెందిన నాయిబ్ సుబేదార్ శ్యామ్ గురుంగ్, రైఫిల్‌మ్యాన్ రంజిత్ సింగ్ కశ్యప్ ఈ కాల్పుల్లో మరణించారు. మరో ఐదుగురు జవాన్లు గాయపడ్డారు. వారిని ఇంఫాల్‌లోని రిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా, ఈ కాల్పులకు సంబంధించి మణిపూర్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులను భద్రతా సిబ్బంది శనివారం అదుపులోకి తీసుకున్నారు. ఈ మెరుపు దాడిలో వినియోగించినట్లు అనుమానిస్తున్న వ్యాన్‌ను ఇంఫాల్‌లోని ముతుమ్ యాంగ్బీ వద్ద స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ వాహనానికి చాలా మంది యజమానులు ఉన్నారని, వారందరినీ గుర్తించినట్లు చెప్పారు. మరోవైపు ఈ సంఘటన నేపథ్యంలో గవర్నర్ అజయ్ కుమార్ భల్లా అధ్యక్షతన శనివారం ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, సీనియర్ పోలీస్ అధికారులు ఇందులో పాల్గొన్నారు. నేరస్థులను త్వరగా గుర్తించేందుకు అన్ని భద్రతా సంస్థల మధ్య సమన్వయం అవసరమని చర్చించారు. అలాగే రహదారులు, రవాణా మార్గాలు, సరిహద్దు మండలాలు వంటి సున్నితమైన ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు రాజ్ భవన్ అధికారులు వెల్లడించారు.

# ఎల్టీటీఈ పునరుద్ధరణకు యత్నం శ్రీలంక మహిళపై ఈడీ దర్యాప్తు

**చెన్నై:** నిషేధిత తమిళ ఉగ్రవాద సంస్థ లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్టీటీఈ) పునరుద్ధరణకు శ్రీలంక మహిళ ప్రయత్నించింది. నకిలీ పాస్‌పోర్ట్ కేసులో అరెస్టై జైలులో ఉన్న ఆమెపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా దర్యాప్తు చేపట్టింది. మనీలాండరింగ్ ఆరోపణలపై ఆమెను ప్రశ్నించనున్నది. శ్రీలంక జాతీయురాలైన లెచ్చుమనన్ మేరీ ఫ్రాన్సిస్కా 2019 డిసెంబర్‌లో టూరిస్ట్




వీసాపై భారత్‌కు వచ్చింది. అయితే వీసా గడువు ముగిసిన తర్వాత కూడా చెన్నైలో ఉండటంతో పాటు నకిలీ పత్రాల ద్వారా భారత్ పాస్‌పోర్ట్ పొందింది. ఈ నేపథ్యంలో 2021 అక్టోబర్‌లో చెన్నై విమానాశ్రయంలో మేరీ ఫ్రాన్సిస్కాను తమిళనాడు సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. భారత్‌లో అక్రమంగా నివసించడం, నకిలీ పాస్‌పోర్ట్ పొందడం వంటి నేరాలపై ఆమెపై కేసు నమోదు చేశారు. కాగా, నిషేధిత ఎల్టీటీఈ పునరుద్ధరణ, ఆ సంస్థ కార్యకలాపాలకు వనరులను సమీకరించడానికి మేరీ ఫ్రాన్సిస్కా కుట్ర పన్నినట్లు దర్యాప్తులో బయటపడింది. యాక్టివ్‌గా లేని బ్యాంకు ఖాతాలను యాక్సెస్ చేయడం, ఎల్టీటీఈ క్యాడర్ల పునఃసమూహానికి సహాయపడేందుకు నిధులు మళ్లించేందుకు ఆమె ప్రయత్నించినట్లు ఆరోపణలున్నాయి. ఆమె వాంగ్మూలాల ఆధారంగా టీ కెన్నిస్టన్ ఫెర్నాండో, కే బాస్కరన్ సహా మరో ఏడుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. మరోవైపు ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు అప్పగించారు. డెన్మార్క్‌లో స్థిరపడిన శ్రీలంక తమిళుడు, మాజీ ఎల్టీటీఈ కార్యకర్త ఉమాకాంతన్‌తో శ్రీలంక మహిళకు సంబంధం ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. ఉమాకాంతన్ సూచనల మేరకు పనిచేస్తున్న ఫ్రాన్సిస్కా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌లోని నిష్క్రియాత్మక ఖాతా నుంచి రూ.42 కోట్లకు పైగా మళ్లించేందుకు ప్రయత్నించినట్లు ఎన్ఐఏ ఆరోపించింది. ఈ కుట్రలో భాగంగా సహచరులకు విదేశీ చెల్లింపులు ఆమె జరిపినట్లు దర్యాప్తులో గుర్తించారు. కాగా, 2021 అక్టోబర్‌లో అరెస్ట్ అయినప్పటి నుంచి పుళల్ సెంట్రల్ జైలులో మేరీ ఫ్రాన్సిస్కా ఉన్నది.

# ఆవు పట్ల అసహజ ప్రవర్తన

**భోపాల్:** ఒక వ్యక్తి ఆవు పట్ల అసహజంగా ప్రవర్తించాడు. ఇది గమనించిన కొందరు వ్యక్తులు హిందూ సంస్థ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆ వ్యక్తి మెడలో చెప్పుల దండ వేసి ఊరేగించారు. ఆ తర్వాత అతడ్ని పోలీసులకు అప్పగించారు. మధ్యప్రదేశ్‌లోని అగర్ మాల్వా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సెప్టెంబర్ 9న నలఖేడ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామానికి చెందిన 55 ఏళ్ల మొహమ్మద్ షాహిద్, ఈద్గా సమీపంలో ఆవు పట్ల క్రూరంగా




ప్రవర్తించాడు. కాగా, ఇది చూసిన కొందరు స్థానికులు హిందూ సంస్థ సభ్యులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు అక్కడకు చేరుకున్నారు. ఆవు పట్ల అనుచితంగా ప్రవర్తించిన షాహిద్ మెడలో బలవంతంగా చెప్పుల దండ వేశారు. అతడ్ని ఆ ప్రాంతంలో ఊరేగించారు.

# ఈవో కి చేయూత పింఛన్దారుల పెన్షన్ పెంపుకై వినతి

**- ఎమ్మార్పీఎస్ భద్రాచలం మండల అధ్యక్షుడు బొక్కా వినేష్ మాదిగ ఆధ్వర్యంలో మహా ధర్నా**
**- భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో ఉన్నత అధికారులకు ఫార్వర్డ్ చేస్తానని హామీ**
**- చేయూత పింఛన్దారుల పెంపుకై డిమాండ్**




**భద్రాచలం సెప్టెంబర్ 21 :** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు భద్రాచలం మండలం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొక్కా వినేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు గుండే సుహాసిని మాదిగ నాయకుల ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది తొలుత గ్రామపంచాయతీ భద్రాచలం ఈఓ కి మెమోరాండం అందించారు చేయూత పింఛన్దారుల పింఛన్ల పెంపుకై ఈవో దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఈవో స్పందించి ఉన్నత అధికారుల దృష్టికి ఈ సమస్యలు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు అనంతరం మహా ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ భద్రాచలం మండల అధ్యక్షుడు బొక్కా వినేష్ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన చేయూత పింఛన్ పెంపు హామీని నీళ్ల మీద రాతల చేశారని ఆయన ఎద్దేవా చేశారు పింఛన్దారుల పెంపును ఆదమరీచారని ఎన్నికలకు ముందు చేయూత పింఛన్దారుల పెన్షన్ను పెంచుతానన్న పింఛన్ పెంపును అటకెక్కించడం మర్యాద కాదని ఆయన హెచ్చరించారు తెలంగాణ రాష్ట్రంలో చేయూత పింఛిందారుల జీవన విధానం అరణ్య రోదనగా ని ఆయన ఆవేదన చెందారు పెరిగిన ధరలకు అనుగుణంగా పింఛన్ పెంచుకుంటే పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ గారి దశల వారి ఉద్యమాలతో తెలంగాణ రాష్ట్రం అతలాకుతలం అవటం ఖాయమని ఆయన పేర్కొన్నారు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేల కూల్చగా తప్పదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తలపెట్టిన మాస్తరమైన చేయూత పింఛన్దారుల పింఛన్ల పెంపు సత్వరమే పెంచాలని లేదంటే ఎమ్మార్పీఎస్ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఉద్యమానికి భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుఒందని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు భద్రా చలం గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో మంద నవీన మాదిగ తిప్పనపల్లి సమత మాదిగ సముద్రాల బుజ్జిషేక్బేగం ఆదిలక్ష్మి , చేయూత పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బెజ్జూర్ వారసంతలో పశువుల పొట్లాట ఒకరి కి గాయాలు,రెండు ద్విచ క్ర వాహనాలు ధ్వంసం

**- బజార్ లో వ్యాపారస్తు లను కొనుగోలుదారుల ఇబ్బందుల పాలు చేస్తు న్న పశువులు**
**- అధికారులు స్పందించి ప్రధాన రహదారులపై పశువులు రాకుండా చర్యలు చేపట్టాలని బాధిత ప్రజలు కోరుతు న్నారు**




**బెజ్జూర్: సెప్టెంబర్ 21,** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని బెజ్జూర్ మండలం వారసంతలో సంచరిస్తున్న పశువులు పోట్లాడుకుంటూ రెండు ద్విచక్ర వాహనాలు ధ్వంసం చేసి ఒకరికి తీవ్ర గా యాలపాలు చేశాయి మం డల అధికారులు వెంటనే స్పందించి కొనుగోలుదారు లను,వ్యాపారస్తులను ఇబ్బందుల పాలు చేస్తూ పంచరిస్తున్న పశువులను నివారించాలని,పశువుల యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని జంతు సంరక్షణ యాక్ట్ ప్రకారం కేసులు చేయాలని గాయా ల పాలైన,ధ్వంసం అయిన వాహనదారులు,కొనుగోలుదారులు, వ్యాపారస్తులు, ప్రజలు కోరుతున్నారు

# రాజుపేట 5లైన్స్ యూత్ చేయూత

**- మానవత్వం పరిమళించిన వేళ**
**గొప్ప హృదయాన్ని చాటుకున్న యూత్**
**- బియ్యం దిన సరుకులు**
**నాగరాజు కుటుంబానికి సహాయం**
**- లివర్ వ్యాధితో బాధపడుతున్న నాగరాజు కుటుంబానికి**
**యూత్ భరోసా**



**భద్రాచలం : సెప్టెంబర్ 21, :** కొంతమంది కుర్రవాళ్ళు ముందు తరం దూతలు పావన నవజీవన బృందావన నిర్మాతలు వారికి మా ఆహ్వానం వారికి మా స్వాగతం అన్నాడు మహాకవి శ్రీశ్రీ నేడు అది అక్షరాల నిజమైంది శ్రీశ్రీ కన్న కలలు నేడు కళ్ళ ముందు కనిపించింది అనడానికి రాజుపేట కాలనీ ఫైవ్ లైన్స్ యూత్ ఆదర్శంగా నిలిచింది లివర్ వ్యాధితో బాధపడుతున్న చంద్రుగొండ నాగరాజు కుటుంబానికి తమ వంతు సహాయార్థం బియ్యం నిత్యవసర వస్తువులు అందజేశారు గత నెల రోజులుగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో లివర్ డ్యామేజ్ అయి వైద్యం చేయించుకుంటున్న చంద్రుగొండ నాగరాజు వ్యాధి తీవ్రతరం అవటం వలన హైదరాబాద్ వెళ్లాలని వైద్యులు సూచించారు అందుకుగాను ఆ కుటుంబం నిరుపేద కుటుంబం అవటం వలన వైద్యం చేయించుకునే స్తోమత లేదని అందర్నీ చేయి చాసి తన భార్య చంద్రుగొండ అరుణ సోషల్ మీడియా ద్వారా పత్రిక ముఖంగా ఆమెకి సహాయం చేయాలని అర్థించింది దానిని చూసిన రాజుపేట కాలనీ 5వ లైన్స్ యూత్ స్పందించి ఆ కుటుంబానికి బాసటగా నిలిచింది తమ వంతు మానవత్వం చాటి బియ్యం నిత్యవసర వస్తువులను తమ వంతు సహకారాన్ని అందించారు యువకుల పెద్ద మనసుకు అందరూ హర్షం వ్యక్తం చేశారు అటువంటి సేవాగుణం యువకుల్లో ఉండటం మంచి పరిణామమని పలువురు వారిని శభాష్ యూత్ అని కాలనీవాసులు ప్రశంసించారు ఇటువంటి సేవాగుణం ప్రతి ఒక్కరికి ఉండాలని ప్రముఖులు సూచించారు లివర్ వ్యాధితో బాధపడుతున్న నాగరాజు భార్య అతని అమ్మ నిండు మనసుతో బియ్యం నిత్యవసర వస్తువులు ఇచ్చి చిన్న వైసైన పెద్ద మనసు చేసుకొని మా కుటుంబాన్ని ఆదరించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఫైవ్ లైన్స్ యూత్ సభ్యులు రావుల అనిల్ కుమార్ కింతాడ మణికంఠ నూకల కిరణ్ కిషోర్ చంద్రకాంత్ పృధ్విరాజ్ ఈశ్వర్ సుమంత్ దుర్గాప్రసాద్ గౌతమ్ సంతోష్ పెద్దలు మార్కాపురం సీతారాములు వీరభద్రం ఆర్ఎంపీ వైద్యులు డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# కలప డిపో సీజ్



**భీమారం:** మంచిర్యాల అటవీశాఖ రేంజ్ ఆఫీసర్ రత్నాకర్ రావు ఆదివారం తెలిపిన వివరాల ప్రకారం, భీమారం మండల కేంద్రంలోని రాజలింగు కుటుంబానికి చెందిన ప్రైవేట్ కలప డిపోను సీజ్ చేశారు. ఇటీవల రిజర్వ్ ఫారెస్ట్ లో 21 టేకు చెట్లు నరికి స్మగ్లింగ్ చేస్తున్న చింతల ప్రదీప్, మగ్గిడి జీవన్, చింతల రాజ్ కుమార్ లను అధికారులు పట్టుకున్నారు. వారు రాజలింగుకి కలప అమ్ముతున్నట్లు నేరం అంగీకరించారు. ఈ చెట్ల విలువ 86,426 రూపాయలు ఉంటుందని, ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు రేంజ్ ఆఫీసర్ వెల్లడించారు. ఇప్పటికే కలప వర్క్ షాప్ ను సీజ్ చేసిన అధికారులు తాజాగా డిపోను కూడా మూసివేశారు

# మంచిర్యాల శాసనసభ్యులు శ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు జన్మదిన వేడుకలు.



**మంచిర్యాల : సెప్టెంబర్ 21** మంచిర్యాల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో మంచిర్యాల కార్పోరేషన్ , హాజీపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిర కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ , దేవాపూర్ (అదానీ) ఓరియెంటెడ్ సిమెంట్ యూనియన్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సోదరుడు కొక్కిరాల సత్య పాల్ రావు పాల్గొని ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. ఇంత పెద్ద మంచి కార్యక్రమం చేపట్టిన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అభినందనలు తెలిపారు.ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపిన దేవాపూర్ అదానీ ఓరియెంటెడ్ సిమెంట్ యూనియన్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సోదరుడు సత్య పాల్ రావు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతి నిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

# భద్రాచలంలో అలరించిన బాలసుబ్రమణ్యం సంగీత లహరి



**భద్రాచలం: సెప్టెంబర్ 21,** పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలం పట్టణంలో ఆదివారం నాడు నటరాజ్ ఎంటర్టైన్మెంట్స్ అండ్ ఈవెంట్ వారి ఆధ్వర్యంలో ఎస్పీ బాలసుబ్రమణ్యం సంగీత లహరి కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. భద్రాచలంలోని గుప్తా కన్వెన్షన్ మందు జరిగిన ఈ కార్యక్రమాన్ని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు ప్రారం భించగా ఆత్మీయ అతిథులుగా హైకోర్టు జడ్జి భీమపాక నగేష్ పట్టణ ప్రముఖులు పాకాల దుర్గాప్ర సాద్ , బుడగం శ్రీనివాస్ పాల్రాజ్ కాలేజీ చైర్మన్ వరలక్ష్మి తో పాటు పాల్గొన్నారు. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులు బాలు పాడిన పాటలు పాడి బాలు గారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నటరాజ్ ఈవెంట్స్ ఆర్గనైజర్ నటరాజ్ (కింగ్) తో పాటు పాల్గొన్నారు.

# చెట్టుకు ఉరితాళ్ళు బిగించుకొని జిల్లా కలెక్టరేట్ ఎదుట గిరిజన హాస్టల్స్ డైలీవేజీ వర్కర్ల నిరసన

**- సమస్యలు పరిష్కరిం చేంత వరకు సిఐటియు అండగానిలబడుతుంది**
**- వంగూరు రాములు సిఐటియు రాష్ట్ర కోశాధికారి**




**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 21,** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట గిరిజన ఆశ్రమ పాఠశా లలు, మరియు హాస్టల్స్ డైలీవేజ్, అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్స్ జేఏసీ గా చేపడుతున్న సమ్మె 10వ రోజుకు చేరుకున్న సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన వంగూరు రాములు గారు సిఐటియు రాష్ట్ర కోశాధికారి మాట్లాడుతూ గిరిజన హాస్టల్ వర్కర్లకు 7 నెలల నుండి వేతనాలు రాక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు అలాగే వేసవి కాలంలో వేతనాలు చెల్లించాలని ఇది వరకే సమ్మర్ క్యాంపు వేతనాలు కూడ పెండింగ్ లో ఉన్నాయని. అధికారులు స్పందించి వెంటనే పెండింగులో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు నిరవధిక సమ్మె సంధర్భంగా గిరిజన హాస్టల్ వర్కర్లను పర్మినెంట్/ టైం స్కేల్ చేయాలని అప్పటి వరకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించాలని. వేతనాలు తగ్గించే జివో నెంబర్ 64 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మరణించిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు పని కల్పించాలని పూర్తి కాలం పని చేస్తున్న వారందరికి పూర్తి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే హాస్టల్స్ లో పనిచేస్తున్న వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి గారు బహిరంగ సభలల్లో మాట్లాడుతూ పేద ఆదివాసి పిల్లలు మంచి చదువులు చదువుకోవడానికి సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని మాట్లాడుతున్నారు మా ప్రభుత్వ హాయంలో బడి పిల్లల్లో డ్రాప్ అవుట్ తగ్గాయని ప్రభుత్వమే పిల్లలకు మూడు పూటల భోజనం పెడుతుందని ఆరోగ్యంగా ఉండడానికి కారణం మా ప్రభుత్వమేనని ఈరోజు చదువుతున్నటువంటి పిల్లలు రేపటి రోజున డాక్టర్లు ఇంజనీర్లు కలెక్టర్లు కావడానికి కారణం పూర్తిగా ప్రభుత్వమేనని గొప్పలు చెప్పుకోవడం బాగుంది ఇది వాస్తవం కూడ. కానీ గిరిజన హాస్టల్ వర్కర్లు మాత్రం పాఠశాలల్లో పిల్లలను తమ పిల్లలుగా భావించి ప్రతిరోజు మూడు పూటల భోజనం వండిపెడుతూ ఆరోగ్యంగా ఉండడానికి కారణం. అవుతున్నారు. ఒక సీఎం స్థానంలో ఉండి అసలు విషయాన్ని పక్క తోవ పట్టించి. తమ ప్రభుత్వం యొక్క గొప్పలు చెప్పుకోవడం చాలా సిగ్గుచేటని నెలల తరబడి వేతనాలు రాకున్నా ఆ పిల్లలకు సకాలంలో భోజనాన్ని వండి పెడుతూ వారి బాగోవులు చూస్తున్న హాస్టల్ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని. పండగ పూట కార్మికులను పస్తులు ఉంచడం ఈ రాష్ట్ర ప్రభుత్వానికే అంకితమని ఎద్దేవా చేశారు లేని పక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెలిశాల క్రిష్ణమాచారి,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీవేజీ , అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టేకం ప్రభాకర్,జిల్లా అధ్యక్షులు తొడసం వసంత్ రావ్, కోశాధికారి మరప రాంబాయి, యూనియన్ ఉపాధ్యక్షులు అరిగెల కోటయ్య, యూనియన్ నాయకులు సదాశివ్ లక్ష్మణ్, భారత్, రమేష్ కుడుమెత సంతోష్,శశికళ ప్రమీల,ఇందు రామదాస్ , గంగుబాయి,జంగుదేవి సీతారాం, తిరుపతి, రుక్మాబాయి,దివ్య,లక్ష్మి మాన్కు. రాధబాయి, పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజే (ఐజేయు)యూనియన్ పోరాట ఫలితమే ఆంక్షలు ఎత్తివేత

**- టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా సంయుక్త కార్యదర్శి మహేష్**



**కొమరం బీమ్ ఆసిఫాబాద్:సెప్టెంబర్ 21,**
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మీడియాపై ఆంక్షలు విధించిన నేపథ్యంలో టియుడబ్ల్యూ జేయూనియన్ పోరాట ఫలితంతోనే జిల్లా కలెక్టర్, ఆసుపత్రి సూపరిటెంట్ ఆంక్షలు ఎత్తివేసారని, టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా సంయుక్త కార్యదర్శి బొజ్జ మహేష్ అన్నారు. వారు విలేకరులతో మాట్లాడుతూ మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ఆసుపత్రి అధికారులు నోటీసులు పెట్టడం పై తమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ధర్నా కార్యక్రమానికి ఇచ్చిన పిలుపుతో అధికారులు స్పందించి, ఆసుపత్రిలో మీడియాపై ఆంక్షలు ఎత్తివేసారని తెలిపారు. టియుడబ్ల్యూజే (ఐేయు) ఎల్లప్పుడూ జర్నలిస్టుల పక్షాన ఉంటూ హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతుందని తెలిపారు

# బీసీసీ అధ్యక్ష రేసులో చెన్నై సూపర్ కింగ్స్ మాజీ బ్యాటర్.



న్యూఢిల్లీ: భారత క్రికెట్ నియంత్రణ మండలి అధ్యక్ష పదవి రేసులోకి మరో క్రికెటర్ పేరు వచ్చి చేరింది. నిన్నటి దాకా బీసీసీ తదుపరి చీఫ్ దిగ్గజ క్రికెట్ సచిన్ టెండుల్కర్, మాజీ స్పిన్నర్ హర్భన్‌సింగ్ పేర్లు ప్రముఖంగా వినిపించాయి. అయితే వారిద్దరూ కాకుండా తాజాగా ఎవరూ ఊహించని పేరు తెరపైకి వచ్చింది. ఆయనే చెన్నై సూపర్ కింగ్స్ మాజీ బ్యాట్స్‌మెన్, మాజీ ఫస్ట్‌క్లాస్ క్రికెటర్ మిథున్ మన్హాస్. అధ్యక్ష పదవి రేసులో మన్హాస్ ముందున్నారని, నేడో రేపో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఇటీవల బీసీసీఐకి చెందిన పలువురు ముఖ్య నిర్ణయాధికారులు, రాష్ట్ర సంఘాల ప్రతినిధులు ఒక అనధికారిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిథున్ అభ్యర్థిత్వం ప్రధానంగా చర్చకు వచ్చిందని తెలిసింది. బోర్డు భవిష్యత్ దృష్ట్యా సమతుల్య నిర్వహణ, రాష్ట్ర సంఘాల మధ్య సఖ్యత వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని ఒక సమన్వయ అభ్యర్థిని నిలబెట్టాలన్న ఆలోచన వ్యక్తమైందని సమాచారం. ఇదేకనుక జరిగితే జమ్ముకశ్మీర్ నుంచి భారత క్రికెట్ పాలకవర్గం అత్యున్నత పదవిని చేపట్టనున్న వ్యక్తిగా మిథున్ నిలువనున్నాడు. 45 ఏండ్ల మిథున్ మన్హాస్ దేశవాళీ క్రికెట్‌లో ఢిల్లీకి ప్రాతినిధ్యం వహించాడు. ఆ తర్వాత జమ్ముకశ్మీర్‌కు మారాడు. ఆటగాడిగా, కోచ్‌గా పలు బాధ్యతలు చేపట్టారు. దులీప్ ట్రోఫీ నార్త్‌జోన్ కన్వీనర్‌గా కూడా వ్యవహరించాడు. ఐపీఎల్‌లో గుజరాత్ టైటన్స్ సపోర్టింగ్ స్టాఫ్‌గా కూడా పనిచేశాడు. ప్రస్తుతం జమ్ముకశ్మీర్ క్రికెట్ సంఘం అడ్మిని స్ట్రేటర్‌గా కొనసాగుతున్నాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో మొత్తం 157 మ్యాచ్‌లు ఆడిన మన్హాస్ 9714 రన్స్ చేశాడు. అయినప్పటికీ జాతీయ జట్టు తలుపు తట్టలేకపోయాడు. అయితే ఐపీఎల్‌లో ఢిల్లీ డేర్ డెవిల్స్, పుణె వారియర్స్, చెన్నై సూపర్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. కాగా, ఈ నెల 23న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించనున్నారు. అవసర మైతే సెప్టెంబర్ 28న జరిగే వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం)లో ఓటింగ్ నిర్వహిస్తారు. రాష్ట్ర యూనిట్ల మధ్య ఏకాభిప్రాయం కుదిరితే, ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశాలున్నాయి. కాగా, కోశాధికారి పదవికి కర్ణాటక వెటరన్ భట్ ఉన్నారని, ఛత్తీస్‌గఢ్ క్రికెట్ సంఘానికి చెందిన ప్రభ్‌తేజ్ సింగ్ భాటియా జాయింట్ సెక్రెటరీగా ఎన్నిక కానున్నట్లు తెలుస్తున్నది.

# వైభవ్ సూర్యవంశీ - ఆయుష్ మాత్రే



భారత క్రికెట్ భవిష్యత్తుగా భావిస్తున్న యువ క్రికెటర్లు వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మాత్రే. ప్రస్తుతం ఈ ఇద్దరూ ఆస్ట్రేలియాలో అండర్-19 జట్టు తరపున ఆడుతూ తమ ప్రతిభను చాటుకుంటున్నారు. అయితే, వీరిద్దరిలో ముందుగా భారత సీనియర్ జట్టులో ఎవరికి అవకాశం లభిస్తుంది అనే చర్చ ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో మొదలైంది. ఈ ప్రశ్నకు భారత మాజీ క్రికెటర్, తన కెరీర్‌లో 61 మ్యాచ్‌లు ఆడిన అంబటి రాయుడు ఒక పోడ్‌కాస్ట్‌లో సమాధానం ఇచ్చి, ఈ చర్చకు ముగింపు పలికారు. ఈ ఏడాది ఆగస్టులో అంబటి రాయుడుతో జరిగిన ఒక పోడ్‌కాస్ట్‌లో.. శుభాంకర్ మిశ్రా అడిగిన ప్రశ్నకు రాయుడు స్పందించారు. "వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మాత్రే.. ఈ ఇద్దరిలో మీరు టీమిండియాలోకి ముందుగా ఎవరిని చూడబోతున్నారు?" అని అడిగినప్పుడు, రాయుడు ఏ మాత్రం ఆలోచించకుండా వైభవ్ సూర్యవంశీ పేరును సూచించారు. ఆయుష్ కంటే వైభవ్ పేరును చెప్పడానికి గల కారణాన్ని కూడా ఆయన వివరించారు. అంబటి రాయుడు మాట్లాడుతూ.. వైభవ్ సూర్యవంశీ ఇంత చిన్న వయసులో ఆడుతున్న తీరు, అతని ఆటలోని పరిణతి చూస్తుంటే, అతడే ముందుగా టీమిండియాలోకి వస్తాడని నాకు అనిపిస్తోందని అన్నారు. వైభవ్ బ్యాట్ స్వింగ్‌ను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. అతని బ్యాటింగ్‌ను దిగ్గజ క్రికెటర్ బ్రయాన్ లారాతో పోల్చారు. అలాగే, వైభవ్‌కి ఒక ముఖ్యమైన సలహా కూడా ఇచ్చారు. ఎక్కువ మంది సలహాలు వినకుండా, కేవలం తన ఆటపై దృష్టి పెట్టమని సూచించారు. ప్రజలు కూడా అతనికి ఎక్కువ జ్ఞానం ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. వైభవ్ సూర్యవంశీ ఆస్ట్రేలియా పర్యటనలో ఇప్పటివరకు 8 అండర్-19 వన్డేలు ఆడి 54 సగటుతో 432 పరుగులు చేశాడు, ఇందులో 143 పరుగుల ఒక భారీ ఇన్నింగ్స్ కూడా ఉంది. అండర్-19 టెస్ట్‌లలో 4 ఇన్నింగ్స్‌లలో 198 పరుగులు చేశాడు, అలాగే అండర్-19 టీ20లలో అతని స్ట్రైక్ రేట్ చాలా బాగుంది. మరోవైపు, ఆయుష్ మాత్రే 8 అండర్-19 వన్డేలలో కేవలం 82 పరుగులు మాత్రమే చేశాడు. అయితే, టెస్ట్‌లలో 2 ఇన్నింగ్స్‌లలో 85 సగటుతో 340 పరుగులు చేసి తన సామర్థ్యాన్ని చాటాడు. ఈ రికార్డులను బట్టి చూస్తే వన్డే ఫార్మాట్‌లో వైభవ్ పైచేయి సాధించగా, టెస్ట్ ఫార్మాట్‌లో ఆయుష్ మెరుగైన ప్రదర్శన కనబరిచాడు. అండర్-19 క్రికెట్‌లో వైభవ్, ఆయుష్ ఇద్దరూ అద్భుతమైన ప్రదర్శనలు ఇస్తున్నారు. అంబటి రాయుడు చెప్పినట్లు, వైభవ్ బ్యాటింగ్ స్టైల్, కెపాసిటీ అతనికి ముందుగా అవకాశాన్ని తెచ్చిపెట్టవచ్చు. అయితే, భవిష్యత్తులో వీరిద్దరూ భారత క్రికెట్‌కు గొప్ప ఆస్తిగా మారతారని మాత్రం చెప్పవచ్చు. రాయుడు అంచనాలు నిజం అవుతాయా లేదా అనేది కాలమే నిర్ణయిస్తుంది.

# భారత్-పాక్ మ్యాచ్. సూరీడు చుక్కలు చూపిస్తాడా




ఆసియా కప్ 2025లో గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు ముగిసిపోయాయి. ఇప్పుడు సూపర్-4 మ్యాచ్‌లు సెప్టెంబర్ 20న మొదలయ్యాయి. రెండో మ్యాచ్ సెప్టెంబర్ 21న దుబాయ్ క్రికెట్ స్టేడియంలో భారత్, పాకిస్తాన్ మధ్య జరగనుంది. ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, ఈ మ్యాచ్‌కి వర్షం అడ్డు తగలకపోయినా, ఇంకో సమస్య ఉండబోతోందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఆ వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. ఆసియా కప్ 2025లో అందరూ ఎదురుచూస్తున్న భారత్, పాకిస్తాన్ మధ్య సూపర్-4 మ్యాచ్ ఈరోజు (సెప్టెంబర్ 21) దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్‌కి వర్షం అడ్డు తగిలే అవకాశం లేదని అక్యువెదర్ నివేదికలు చెబుతున్నాయి. అయితే, ఆటగాళ్లకు మాత్రం అక్కడి వాతావరణం పెద్ద సవాలుగా మారనుంది. మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది. మ్యాచ్ సమయంలో ఉష్ణోగ్రత 36 నుంచి 37 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉండే అవకాశం ఉంది. అయితే, మ్యాచ్ కొనసాగే కొద్దీ ఉష్ణోగ్రత తగ్గే అవకాశం ఉంది. కానీ, ఆటగాళ్లకుమాత్రం అక్కడి వాతావరణం పెద్ద సవాలుగా మారనుంది. మ్యాచ్ భారత కాలమానం ప్రారంభమవుతుంది. పెద్ద సమస్య తేమ. ఇది 50 శాతం వరకు ఉండవచ్చని అంచనా. ఈ అధిక తేమ వల్ల ఆటగాళ్లకు అలసట, నీరసం పెరిగిపోతాయి. ఇది వారి ప్రదర్శనపై ప్రభావం చూపవచ్చు. దుబాయ్ పిచ్, రికార్డులుపిచ్: దుబాయ్ స్టేడియం పిచ్ బ్యాట్, బాల్ రెండింటికీ అనుకూలంగా ఉంటుంది. అయితే, స్పిన్నర్లు ఈ పిచ్‌పై కీలక పాత్ర పోషిస్తారు. ఇక్కడ మొదటి బ్యాటింగ్ చేసే జట్టు సగటు స్కోరు 140 నుంచి 145 పరుగుల మధ్య ఉంటు ంది. భారత్-పాక్ రికార్డులు: టీ20 అంతర్జా తీయ మ్యాచ్‌లలో పాకిస్తాన్‌పై భారత్ అద్భుత మైన రికార్డును కలిగి ఉంది. మ్యాచ్‌లలో టీమిం డియా 11 మ్యాచ్‌లు గెలిచి, కేవలం 3 మ్యాచ్‌లలో మాత్రమే ఓడింది. దుబాయ్ స్టేడియం రికార్డు: దుబాయ్ స్టేడియ ంలో భారత్, పాకిస్తాన్ మధ్య ఇప్పటివరకు 4 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో భారత్ 2 మ్యాచ్‌లు గెలిచింది, పాకిస్తాన్ కూడా 2 మ్యాచ్‌లు గెలిచింది. భారత జట్టులో: అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, శివమ్ దుబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి పాకిస్తాన్ జట్టులో: సాయిమ్ ఆయుబ్, సాహిబ్‌జాదా ఫర్హాన్, మహ్మద్ హారిస్ (వికెట్ కీపర్), ఫఖర్ జమాన్, సల్మాన్ ఆగా (కెప్టెన్), ఖుష్దిల్ షా, హసన్ నవాజ్, మహ్మద్ నవాజ్, షాహీన్ అఫ్రిదీ, హారిస్ రౌఫ్, అబ్రార్ అహ్మద్ దీంతో ఈసారి ఈ స్టేడియంలో ఎవరు గెలుస్తారో అనే ఉత్కంఠ పెరిగిందిమొత్తం మీద, ఈ మ్యాచ్ ఆటగాళ్ల శారీరక సామర్థ్యానికి పెద్ద పరీక్షగా నిలవనుంది. బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్‌పై స్పిన్నర్ల పాత్ర ఎలా ఉంటుందో చూడాలి.

# ఐసీఐసీఐ అదిరే ఆఫర్స్ పండగ షాపింగ్ పై రూ.50,000 వరకు డిస్కౌంట్




పండుగ సీజన్ వేళ ఐసీఐసీఐ బ్యాంక్ తన వార్షిక ఫెస్టివ్ బొనాంజా ఆఫర్లను ప్రకటించింది. ఈ ఆఫర్ల ద్వారా కస్టమర్లు వివిధ రకాల వస్తువులపై రూ. 50,000 వరకు డిస్కౌంట్, క్యాష్‌బ్యాక్ పొందవచ్చు. ఈ ఆఫర్లు మొబైల్స్, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్, ట్రావెల్, కిరాణా, ఫర్నిచర్, డైనింగ్ వంటి అనేక రంగాలలో అందుబాటులో ఉన్నాయి. ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్/డెబిట్ కార్డులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, కార్డ్‌లెస్ ఈఎంఐ, కన్స్యూమర్ ఫైనాన్స్ ద్వారా కస్టమర్లు ఈ ప్రయోజనాలను పొందవచ్చని బ్యాంక్ వెల్లడించింది. అంతేకాకుండా నో-కాస్ట్ ఈఎంఐ సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ప్రముఖ బ్రాండ్స్‌తో భాగస్వామ్యంఈ ఆఫర్ల కోసం ఐసీఐసీఐ బ్యాంక్ ఆపిల్, ఫ్లిప్‌కార్ట్, క్రోమా, రిలయన్స్ డిజిటల్, వన్‌ప్లస్, మేక్‌మైట్రిప్, గోయిబిబో, యాత్ర, బ్లింకిట్, స్విగ్గీ, అజియో, డిస్ట్రిక్ట్, పెప్పర్‌ఫ్రై వంటి ప్రముఖ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. సెప్టెంబర్ 23 నుంచి ప్రారంభం కానున్న ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సందర్భంగా ఐసీఐసీఐ కస్టమర్‌లు అదనంగా 10శాతం డిస్కౌంట్ పొందవచ్చు. ఏ వస్తువులపై ఎంత డిస్కౌంట్? మొబైల్స్ ఎలక్ట్రానిక్స్: ఐఫోన్ 17 కొనుగోలుపై రూ. 6,000 వరకు ఇన్‌స్టంట్ క్యాష్‌బ్యాక్, వన్‌ప్లస్‌పై రూ. 5,000 వరకు తగ్గింపు, నథింగ్ స్మార్ట్‌ఫోన్‌లపై రూ. 15,000 వరకు తగ్గింపు లభిస్తుంది. అలాగే ఎల్‌జీ, హైయర్, పానసోనిక్ వంటి బ్రాండ్ల ఎలక్ట్రానిక్స్‌పై రూ. 50,000 వరకు క్యాష్‌బ్యాక్ /తగ్గింపులు ఉన్నాయి. ఫ్యాషన్ ప్రయాణం: టాటా క్లిక్‌లో 15శాతం డిస్కౌంట్, అజియోలో 10శాతం డిస్కౌంట్ పొందవచ్చు. మేక్‌మైట్రిప్, గోయిబిబో, యాత్ర, ఈజ్‌మైట్రిప్, ఇక్సిగో, పేటీఎం ఫ్లైట్స్‌లో విమానాలు, హోటళ్ళు, హాలిడే ప్యాకేజీలపై రూ. 10,000 వరకు తగ్గింపు ఉందికిరాణా, ఫర్నిచర్ %-% భోజనం: బిగ్‌బాస్కెట్, బ్లింకిట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్‌లపై డిస్కౌంట్లు అందుబాటులో ఉన్నాయి. పెప్పర్‌ఫ్రై, లివ్‌స్పేస్, ది స్లీప్ కంపెనీపై 35శాతం వరకు తగ్గింపు లభిస్తుంది. స్విగ్గీ, ఈజీడైనర్, బిర్యానీ బై ది కిలో, డిస్ట్రిక్ట్ వంటి ప్లాట్‌ఫారమ్‌లపై కూడా ఆకర్షణీయమైన ఆఫర్లు ఉన్నాయి. బ్యాంక్ రుణాలపై ప్రత్యేక పండుగ ఆఫర్లుఈ పండుగ సీజన్‌లో ఐసీఐసీఐ బ్యాంక్ రుణాలపై కూడా ప్రత్యేక ఆఫర్లను అందిస్తోంది. గృహ రుణం: జీతం పొందే కస్టమర్లకు కేవలం రూ. 5,000 ప్రాసెసింగ్ ఫీజుతో లోన్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ ఆఫర్ డిసెంబర్ 15 వరకు చెల్లుతుంది. ఆటో లోన్: తక్షణ ఆటో రుణాలపై ప్రాసెసింగ్ ఫీజు రూ. 999 మాత్రమే. ఈ ఆఫర్ అక్టోబర్ 31 వరకు అందుబాటులో ఉంటుంది. పర్సనల్ లోన్: ఈ రుణాలపై వడ్డీ రేట్లు 9.99శాతం నుండి ప్రారంభమవుతాయి. ఈ ఆఫర్ సెప్టెంబర్ 30 వరకు చెల్లుతుంది. సెక్యూరిటీలపై రుణం: రూ. 20 లక్షల వరకు రుణాలపై ప్రాసెసింగ్ ఫీజు కేవలం రూ. 1,000. ఈ ఆఫర్ డిసెంబర్ 31వరకు చెల్లుబాటులో ఉంటుంది. ఈ ఆఫర్ల గురించి ఐసీఐసీఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాకేష్ ఝా మాట్లాడుతూ.. "కస్టమర్ల అవసరాలను తీర్చడానికి ఈ ఫెస్టివ్ బొనాంజా ఆఫర్లను రూపొందించాం. ఈ ప్రయోజనాలను పొందడానికి కస్టమర్లు తమ సమీపంలోని ఐసీఐసీఐ బ్యాంక్ బ్రాంచ్‌ను సంప్రదించవచ్చు. అన్ని ఆఫర్లకు నిబంధనలు, షరతులు వర్తిస్తాయి," అని తెలిపారు.

# ఐటీ రిఫండ్ ఇంకా రాలేదా




అయితే వీటిని ఓసారి పరిశీలించండి.. ఈ నెల 16తో ఆదాయ పన్ను (ఐటీ) రిటర్న్‌ల ఫైలింగ్ ముగిసింది. దాదాపు ఏడు కోట్ల మందికిపైగా తమ రిటర్న్‌లు ఫైల్ చేశారు. వీరిలో చాలా మంది రిఫండ్స్ కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు. జూన్-జూలైలో రిటర్న్ ఫైల్ చేసినా ఇంకా మాకు రిఫండ్ అందలేదని చాలా మంది ఫిర్యాదు చేస్తున్నారు. మరోపక్క ఐటీ రిటర్న్‌ల ప్రాసెసింగ్, ఈ-వెరిఫికేషన్ శరవేగంగా చేస్తున్నట్టు ఐటీ శాఖ చెబుతోంది. అయినా రిఫండ్స్ ఎందుకు ఆలస్యమ వుతున్నా యో తెలుసుకుందాం. ఆలస్యానికి కారణాలు ఐటీ రిటర్న్ ఫైల్ చేసి ఈ-వెరిఫికేషన్ పూర్తయిన నాలుగు నుంచి ఐదు వారాల్లో రిఫండ్ మొత్తం ఆయా వ్యక్తుల బ్యాంకు ఖాతాల్లో పడాలి. ఈ గడువులోగా రిఫండ్ రాకపోతే ఈ కింది విషయాలు కారణమై ఉంటాయి. అవేమిటంటే. .ఐటీ శాఖ వద్ద ఉండే టాక్స్‌పేయర్ ఇన్ఫర్మేషన్ సమ్మరీ (టీఐఎస్), యాన్యువల్ ఇన్ఫర్మేషన్ సమ్మరీ (ఏఐఎస్), ఫామ్ 26ఏఎసలోని సమాచారానికి, ఫైల్ చేసిన రిటర్న్‌లోని సమాచారంమధ్య తేడాలుఐటీ శాఖ నుంచి ఏమైనా నోటీసులు, రివ్యూల సమాచారం వచ్చినప్పుడుబిజినెస్ ఆదాయం, మూలధన లాభాలు, అనేక తగ్గింపులు (డిడక్షన్స్) ఉన్నప్పుడురిఫండ్ మొత్తం రూ. 50,000 కంటే ఎక్కువగా ఉన్నప్పుడుటీడీఎస్ డేటాలో తేడాలు. రిటర్న్‌ల్లోని వివరాలను పూర్తి స్థాయిలో పరిశీలించాల్సిన అవసరం ఏర్పడినప్పుడుబ్యాంకు ఖాతాను ముందుగా వ్యాలిడేట్ చేయకపోవడంబ్యాంకు ఖాతాలోని పేరు, పాన్ కార్డుపై ఉన్న పేరులో తేడాతప్పుడు ఐఎఫ్ఎస్‌సీ కోడ్ ఉన్నప్పుడుఐటీఆర్‌లో పేర్కొన్న బ్యాంకు ఖాతా క్లోజ్ చేసినప్పుడుపాన్ కార్డును ఆధార్‌తో అనుసంధానం చేయకపోవటం ఐటీఆర్ స్టేటస్ రకాలుసబ్‌మిటెడ్ అండ్ పెండింగ్ ఫర్ ఈ-వెరిఫికేషన్ అని వస్తే: రిటర్న్ ఫైల్ చేసినా ఈ-వెరిఫికేషన్ పూర్తి కాకపోవడం లేదా సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్ (సీపీసీ)కు వెరిఫై చేసిన మీ రిటర్న్ ఇంకా అందలేదని అర్థం. సక్సెస్‌ఫుల్లీ ఈ-వెరిఫైడ్ అని వస్తే: మీ రిటర్న్ ఈ-వెరిఫై చేయబడింది. అయితే రిటర్న్‌లోని విషయాలను ఇంకా ప్రాసెస్ చేయలేదు అని అర్థం. ప్రాసెస్డ్: మీరు దాఖలు చేసిన రిటర్న్ విజయవంతంగా ప్రాసెస్ చేయబడింది అని అర్థం. డిఫెక్టివ్: మీరు ఫైల్ చేసిన రిటర్న్‌లో కీలకమైన కొన్ని వివరాలు లేకపోవడం లేదా తేడాలు ఉన్నాయని అర్థం. ఇలాంటి సందర్భాల్లో నిర్ణీత కాలవ్యవధిలోగా ఈ లోపాలను సవరించి మళ్లీ రిటర్న్ ఫైల్ చేయాలని ఐటీ శాఖ సెక్షన్ 139 (9) కింద నోటీసులు జారీ చేస్తుంది. ఆ నోటీసులకు స్పందించకపోతే మీ ఐటీ రిటర్న్‌ను చెల్లనిదిగా భావించి ప్రాసెస్ చేయరు. కేసు ట్రాన్స్‌ఫర్డ్ టు అసెసింగ్‌ఆఫీసర్: మీ రిటర్న్‌లోని కొన్ని విషయా ల్లో ఏమైనా తీవ్రమైన తేడాలు ఉంటే సీపీసీ ఆ రిటర్న్‌లు అసెసింగ్ అధికారికి బదిలీ చేస్తుంది. అప్పుడు అసెసింగ్ అధికారి అడిగిన వివరాలు సబ్‌మిట్ చేస్తే సరిపోతుంది. చెక్ చేయడం ఎలా? మన రిఫండ్ ఎందుకు ఆలస్యమవుతుందనే విషయాన్ని ఈ కింది పద్ధతిలో చెక్ చేసుకోవచ్చు. పాన్ నంబర్, పాస్‌వర్డ్ ద్వారా వెబ్‌సైట్‌లోకి లాగిన్ కావాలి. ఇందుకోసం ఇప్పటికే మీ పాన్ నంబర్‌ను మీ ఆధార్ నంబరుతో అనుసంధానం చేసి ఉండాలివివరాలు లేకపోవడం లేదా తేడాలు ఉన్నాయని . ఒకవేళ చేసి ఉండకపోతే, ఇదే వెబ్‌సైట్‌లోని 'లింక్ నౌ' బటన్ ఆప్షన్ ద్వారా అనుసంధానించాలి. లాగిన్ అయిన తర్వాత టాప్ మెనూలో ఉన్న నౌ యువర్ రిఫండ్ స్టేట్‌సపై క్లిక్ చేయాలి. ఇప్పుడు ఈ-ఫైల్ ట్యాబ్‌లోకి వెళ్లి 'ఇన్‌కమ్‌ట్యాక్స్ రిటర్న్స్' ట్యాబ్ మీద క్లిక్ చేసి 'వ్యూ ఫైల్డ్ రిటర్న్స్' ఆప్షన్‌ను ఎంచుకోవాలి. ఇప్పుడు కోరుకున్న అసెస్‌మెంట్ సంవత్సరానికి సంబంధించి మీ రిఫండ్ స్టేటస్ స్క్రీన్‌పై కనిపిస్తుంది.

# సెప్టెంబర్ 22 నుంచి పాల ధరలు డౌన్



దేశవ్యాప్తంగా వినియోగదారులకు శుభవార్త వచ్చేసింది. పాల ఉత్పత్తుల నుంచి ఉపశమనం వచ్చింది. దేశంలో ప్రముఖ బ్రాండ్ అముల్‌తో పాటు ఇతర ప్రముఖ డైరీ కంపెనీలు కూడా తమ పాల ఉత్పత్తుల ధరలను తగ్గించనున్నట్లు ప్రకటించాయి. ఈ ధరల తగ్గింపు సెప్టెంబర్ 22, 2025 నుంచి అమల్లోకి రానుంది.

పెరుగుతున్న దైనందిన ఖర్చుల మధ్య ఇది ప్రతి కుటుంబానికీ ఊరట కలిగించే పరిణామం. ప్రధానంగా పాలు, పెరుగు, వెన్న, చీజ్ లాంటి ఉత్పత్తుల ధరలు తక్కువ కావడం వల్ల సాధారణ ప్రజలకు ఊరట లభించనుంది.

తగ్గింపునకు కారణంఈ క్రమంలో 700 కంటే ఎక్కువ అముల్ ఉత్పత్తుల ప్యాక్‌లపై ఈ ధరల తగ్గింపు వర్తించనుంది. ఇందులో వెన్న, నెయ్యి, చీజ్, పనీర్, చాక్లెట్లు, బేకరీ ఐటమ్స్, ఫ్రోజన్ స్నాక్స్ వంటి ఉత్పత్తులు ఉన్నాయి. ఈ ధర తగ్గింపునకు కారణం, ఇటీవల కేంద్ర ప్రభుత్వం %+ూ% (గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్) రేట్లను తగ్గించడం. దానివల్ల ఏర్పడిన లాభాన్ని అముల్ పూర్తిగా వినియోగదారులకు మళ్లించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది. వెన్న, నెయ్యి ధరల్లో భారీ తగ్గింపు100 గ్రాముల వెన్న ధర: రూ. 62 నుంచి రూ. 58కి తగ్గింది500 గ్రాముల వెన్న: రూ. 305 నుంచి రూ. 285కి తగ్గింది1 లీటర్ నెయ్యి ప్యాక్: రూ. 650 నుంచి రూ. 610కి5 లీటర్ల టిన్: రూ. 3,275 నుంచి రూ. 3,075కి తగ్గిందిఅముల్ తాజా టోన్డ్ మిల్క్ (1 లీటర్ రూ. 77 నుంచి రూ. 75కిఅముల్ గోల్డ్ మిల్క్ (1 లీటర్: రూ. 83 నుంచి రూ. 80కిఫ్రోజన్ పనీర్ (200రూ. 99 నుంచి రూ. 95కిమదర్ డెయిరీ కూడాఈ ధర తగ్గింపు నేపథ్యంలో మరో ప్రముఖ బ్రాండ్ మదర్ డెయిరీ కూడా సెప్టెంబర్ 22 నుంచి తన ఉత్పత్తులపై ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. దీంతోపాటు ఇతర సంస్థలు కూడా వారి ఉత్పత్తులపై తగ్గింపు ధరలను అందించే అవకాశం ఉంది. ఈ దసరా, దీపావళి పండుగల సమయంలో వినియోగదారులకు ఇది శుభవార్త అని చెప్పవచ్చు. ధరలు తగ్గించడంతో వినియోగం మరింత పెరిగే అవకాశం ఉందని కంపెనీలు భావిస్తున్నాయి.

TO-DAY TELANGANA


# ఏంటి 'ఘాటీ'కి అనుష్క ఫస్ట్ ఛాయిస్ కాదా





చాలా గ్యాప్ తర్వాత టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క నటించిన సినిమా ఘాటి. వేదం లాంటి సూపర్ హిట్ తర్వాత అనుష్కా శెట్టి- క్రిష్ జాగర్ల మూడి కాంబినేషన్ లో తెరకెక్కిన రెండో సినిమా ఇది. అలాగే విక్రమ్ ప్రభు, రమ్య కృష్ణన్, జగపతి బ్బా, జిషు సేన్ గుప్తా, రవీంద్ర విజయ్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి ఘాటీ సినిమాను నిర్మించారు. నాగవెల్లి విద్యాసాగర్ స్వరాలు సమకూర్చారు. గంజాయి స్మగ్లింగ్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ యాక్షన్ థ్రిల్లర్ మూవీ రిలీజ్ కు ముందే భారీ అంచనాలే ఉన్నాయి. టీజర్, ట్రైలర్, సాంగ్స్ తెలుగు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. అయితే తీరా థియేటర్ల లో విడుదలయ్యాక మాత్రం ఆడియెన్స్ ను తీవ్రంగా నిరాశపర్చింది ఘాటీ సినిమా. ఉపాధ్యాయుల దినోత్సవం కానుకగా సెప్టెంబర్ 05న విడుదలైన ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. దీనికి తోడు పుష్ప సినిమాతో పోలికలు ఉండడంతో ఈ మూవీపై జనాలు ఎక్కువగా ఇంట్రెస్ట్ చూపించలేదు. దీంతో ఘాటీ సినిమా త్వరగానే థియేటర్లలో నుంచి వెళ్లిపోయింది. నిర్మాతలకు కూడా భారీగానే నష్టాలు వచ్చినట్లు తెలిసింది. కాగా ఈ సినిమా రిజల్ట్ తో అనుష్క కూడా పూర్తిగా నిరాశ చెందింది. అందుకే మూవీ రిలీజయ్యాక సోషల్ మీడియాకు గుడ్ బై చెబుతున్నట్లు ప్రకటించింది. అయితే ఘాటీ సినిమాకు అనుష్క ఫస్ట్ ఛాయిస్ కాదట. నిజానికి క్రిష్ ఈ సినిమాను అనుష్కతో చేయాలని మొదట అనుకోలేదట. ఈ సినిమాను ముందుగా లేడీ సూపర్ స్టార్ నయనతారతో చేయాలనుకున్నార ట. ఆమె ఇంటికి వెళ్లి స్టోరీ కూడా వినిపి ంచారట. అయితే ఆ స్టోరీ విన్న నయనతార పెద్దగా ఆసక్తి చూపించలేదట. సినిమాలో వయలెంట్ కంటెంట్ ఎక్కువగా ఉండడం, పైగా అప్పటికే తన సినిమా డైరీ ఫుల్ కావడంతో ఘాటీ సినిమా చేయలేనని చెప్పేసిందట. దీంతో క్రిష్ అనుష్కను సంప్రదించారట. అప్పటికే తనకు వేదం లాంటి సూపర్ హిట్ సినిమా ఇచ్చిన డైరెక్టర్ కావడంతో స్వీటీ వెంటనే ఘాటీ మూవీకి ఓకే చెప్పేసిందట. కాగా ఘాటీ సినిమా రిలీజ్‌కు ముందే సోషల్ మీడియాలో విపరీతంగా హైప్ వచ్చింది. అయినా సరే సినిమాకు అనుకున్నంత రెస్పాన్స్ రాలేదు.

# పవన్ కళ్యాణ్ 'ఓజీ' మానియా విడుదలకు ముందే సంచలనాలు






పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'ఓజీ'చిత్రం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమా దసరా కానుకగా ఈ నెల 25న థియేటర్లలో విడుదల కానుంది. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మించారు. ఇప్పటికే 'ఓజీ' సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సినిమా పూర్తిగా ఆకట్టుకునేలా ఉందని సమాచారం. సెన్సార్ బోర్డు %ఖ/ూ% సర్టిఫికెట్ జారీ చేసింది. ఇది కుటుంబ ప్రేక్షకులు కూడా ఆస్వాదించగల సినిమాగా ఉంటుందని తెలుస్తుంది. ఓవర్సీస్‌లో సినిమా హవా మొదలైంది. ముఖ్యంగా నార్త్ అమెరికాలో ఈ చిత్రం ప్రీమియర్ షోలు ఇప్పటికే 2 మిలియన్ మార్క్ దాటి అడ్వాన్స్ బుకింగ్స్ నమోదు చేశాయి. మేకర్స్ విడుదల చేసిన పోస్టర్ ప్రకారం, ఇది ట్రైలర్ విడుదల కాకముందే సాధించిన ఫీట్ కావడం గమనార్హం. ట్రైలర్ రాగానే ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశముందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 'ఓజీ' మరో అరుదైన రికార్డు సాధించింది. ప్రముఖ టిక్కెట్ బుకింగ్ ప్లాట్‌ఫారమ్ అయిన యాప్, సీట్ మ్యాప్ లో ప్రతి సీటుపై అనే ట్యాగ్ కనిపించేలా డిజైన్ చేయడం సినిమాకు ఓ ప్రత్యేక గుర్తింపుగా మారింది. తెలుగు సినిమాల్లో ఇలా మొదటిసారి జరగడం విశేషం. ఈ విషయాన్ని డీవీవీ ఎంటర్‌టైన్‌మె ంట్స్ అధికారికంగా వెల్లడించి ం ది. "అమలాపురం నుంచి అమెరికా వరకూ మోత మోగిపోతోంది" అంటూ వారు పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ 'ఓజీ' బుకిం గ్స్ ప్రారంభమయ్యాయి. ప్రసాద్ ఐమ్యాక్స్ సంస్థ తమ వెబ్‌సైట్లో బుకింగ్స్ ఓపెన్ చేయగా, బుక్ మై షో, యాప్‌లలో మాత్రం ఇంకా ప్రారంభం కాలేదు. దీంతో ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. అయినా కూడా మొదటి రోజు ఫుల్ హౌస్ షోలు ఖాయంగా కనిపిస్తున్నాయి. విడుదలకు ఇంకా నాలుగు రోజులు మాత్రమే సమయం ఉండగా, 'ఓజీ' ఇప్పటికే ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. తొలిరోజే 100 కోట్ల మార్క్‌ను దాటేసేలా ఉందని అంచనాలు ఉన్నాయి. గతంలో 'హరిహర వీరమల్లు'తో నిరాశపరిచిన పవన్ కళ్యాణ్, ఈసారి 'ఓజీ'తో ఫ్యాన్స్ ఆశలకి అవధులు లేకుండా చేస్తాడని ట్రేడ్ పండితులు భావిస్తున్నారు.

# బాలీవుడ్‌లో రష్మికకు మరో బంపరాఫర్



పాన్ ఇండియా బ్యూటీ రష్మిక మందన్న క్రేజ్ అమాంతం పెరిగిపోతోంది. దక్షిణాదితో పాటు బాలీవుడ్ లోనూ ఈ అమ్మడికి వరుసగా అవకాశాలు దక్కుతున్నాయి. తాజాగా ఈ నేషనల్ క్రష్ ప్రియాంక చోప్రా స్థానానికే ఎసరు పెట్టిందని బాలీవుడ్ లో రూమర్లు గట్టిగా వినిపిస్తున్నాయి. ఇది ఆశ్చర్యంగా అనిపించవచ్చు కానీ ఇది నిజం. ఇప్పటివరకు 'క్రిష్' సిరీస్ లో తెరకెక్కిన సినిమాల్లో గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రానే హీరోయిన్ గా నటించింది. అయితే ఇప్పుడు 'క్రిష్ 4' చిత్రంలో ప్రియాంక స్థానాన్ని రష్మిక భర్తీ చేయనుందని సమాచారం. 'క్రిష్ 4' చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ పనులు చకా చకా జరుగుతున్నాయి. దీనితో పాటు, నటీనటుల ఎంపిక కూడా ఓ కొలిక్కి వచ్చేసింది. ప్రియాంక చోప్రా ప్రస్తుతం హాలీవుడ్‌లో స్థిరపడింది. ప్రస్తుతానికి ఆమె హిందీ సినిమాలు చేసే అవకాశం లేదు. దీంతో క్రిష్ 4లో ఇతర నటీమణులను ఎంపిక చేసుకోవడం టీమ్‌కు అనివార్యం. ఈ సమయంలో దర్శక నిర్మాతల కళ్లు రష్మిక మందన్నపై పడ్డాయి'క్రిష్ 4' సినిమాలో హృతిక్ రోషన్ హీరో. అంతేకాదు దర్శకత్వం కూడా తన వహిస్తున్నాడు. ఇక రష్మిక మందన్న విషయానికి వస్తే.. ఇప్పటి వరకు అతనితో కలిసి నటించలేదు. దీంతో ఈ కొత్త జంటను చూడటానికి అభిమానులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రష్మిక మందన్న 'పుష్ప,' 'పుష్ప 2', 'యానిమల్', 'ఛావ' సినిమాలతో స్టార్ హీరోయిన్ గా ఎదిగిపోయింది. సల్మాన్ ఖాన్ తో కలిసి నటించిన సికిందర్ పరాజయాం పాలైనా ఈ నేషనల్ క్రష్ క్రేజ్ కొంచెం కూడా తగ్గలేదు. ఇప్పుడీ ముద్దుగుమ్మ చేతిలో స్టార్ హీరోల సినిమాలతో పాటు లేడీ ఓరియంటెడ్ మూవీస్ ఉన్నాయి. ఇప్పుడు 'క్రిష్ 4' ఆఫర్ కూడా రష్మికకు వచ్చిందని టాక్. అయితే చిత్ర బృందం దీని గురించి ఇంకా అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.'ఇదమ్మా నీ అసలు స్వరూపం'.. రీతూ చౌదరి తొండాట.. వీడియో వైరల్‌రష్మిక ప్రస్తుతం 'థామ' అనే హిందీ సినిమాలో నటిస్తోంది. దీనితో పాటు 'కాక్టెయిల్ 2' సినిమాలో కూడా యాక్ట్ చేస్తోంది. వీటితో పాటు 'ది గర్ల్ ఫ్రెండ్' లాంటి లేడీ ఓరియంటెడ్ మూవీలోనూ లీడ్ రోల్ పోషిస్తోంది. ఇప్పుడు హృతిక్ సినిమాలో హీరోయిన్ గా ఛాన్స్ వస్తే రష్మిక కెరీర్ నెక్ట్స్ లెవెల్ కు చేరుకున్నట్లేనని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# బ్యూటీ'.. సినిమా రివ్యూ! ఎలా ఉందంటే




సెప్టెంబర్ నెలలో పెద్ద సినిమాల తాకిడి లేకపోవడంతో చిన్న సినిమాలు వరుస కట్టాయి. ఈ శుక్రవారం డైరెక్ట్, డబ్బింగ్ కలిపి నాలుగు సినిమాలు ప్రేక్షకుల ముందుక ొచ్చాయి. అందులో అంకిత్ కొయ్య నిలాఖి పాత్ర జంటగా నటించిన 'బ్యూటీ' చిత్రం ఒకటి. వీకే నరేష్ నితిన్ ప్రసన్న వాసుకి, ప్రసాద్ బెహరా, నాగేంద్ర మేడిద, తదితరులు కీలక పాత్రధారులు. మారుతీ టీం వర్క్స్, వానర స్టూడియోస్ పతాకాలపై అడిదాల విజయపాల్ రెడ్డి నిర్మించారు. జె.ఎస్.ఎస్ వర్ధన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం టీజర్, ట్రైలర్‌లతో ప్రేక్షకుల్లో ఆసక్తి రేపింది. శు క్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం ప్రేక్షకుల్ని ఏ మేరకు మెప్పించిందో చూద్దాం. కథఅలేఖ్య (నీలఖి పాత్ర) మధ్య తరగతి కుటుంబానికి చెందిన అందమైన అమ్మాయి. వైజాగ్‌లో ఇంటర్ చదువుతున్న ఆమెకు అమాయకత్వం, కోపం, సంతోషం ఇలా ఏదైనా కాస్త ఎక్కువే. అలేఖ్య తండ్రి నారాయణ(నరేష్) క్యాబ్ డ్రైవర్. కూతురు అంటే పంచ ప్రాణాలు. అర్జున్ (అంకిత్ కొయ్య) పెట్ ట్రైనర్. కాలేజ్ దగ్గర అలేఖ్యతో పరిచయమవుతుంది, అది ప్రేమ వరకూ వెళ్తుంది. అంకిత్, అలేఖ్య కలిసి చేసిన ఓ తప్పు వల్ల ఇంట్లో వాళ్లకి భయపడి వైజాగ్ వదిలి 'హైదరాబాద్ పారిపోతారు. కనిపించని కూతుర్ని వెతుక్కుంటూ నారాయణ కూడా హైదరాబాద్ బయలుదేరతాడు. మరోవైపు అమ్మాయిల అసభ్యకర వీడియోలు చిత్రీకరించి బ్లాక్‌మెయిల్ చేస్తూ డబ్బు లాగుతుంటాడు రోహిత్. అతనికి హీరోకి సంబంధం ఏంటి? అసలు కథ హైదరాబాద్‌కి షిఫ్ట్ అయ్యాక ఏం జరిగింది. అలేఖ్య, అర్జున్ ప్రేమ సుఖాంతం అయిందా? లేదా అన్నది మిగతా కథ. విశ్లేషణ:ఓ మధ్య తరగతి కుటుంబం, కాస్త ఎఫెక్షన్ చూపిస్తే ప్రేమ అని నమ్మే అమ్మాయి, మాయ మాటలతో అమ్మాయిలను ట్రాప్ చేసే యువకులు.. దాని ద్వారా ఎదురైన సమస్యలతో క్రైమ్ డ్రామాగా తెరకెక్కించిన చిత్రమిది. ఫస్టాఫ్ అంతా అలేఖ్య కాలేజ్, కుటుంబం, తను ప్రేమలో పడటంతో సాగుతుంది. చిన్న పరిచయంతో అలేఖ్య, అర్జున్‌ల మధ్య బాండింగ్ ఎలా బలపడిందో సరిగ్గా చూపించలేదు. ప్రేమ మొదలైనప్పటి నుంచీ కన్నా, కన్నమ్మా అంటూ పిలుచుకోవడం ప్రేక్షకుడికి ఇబ్బంది కలిగిస్తుంది. ఈ రోజుల్లో ప్రేమికులు మధ్య జరిగేది ఇదే అయినా హీరోహీరోయిన్ పాత్రలు కొన్ని సన్నివేశాల్లో నిబ్బా %-% నిబ్బి చేష్టలుగా అనిపిస్తుంది. హీరోహీరోయిన్ మధ్య కెమిస్ట్రీ, రొమాంటిక్ సీన్స్ బాగా పండాయి. ఫస్టాఫ్ అంతా తెలిసిన కథతో సోసోగా సాగింది. (%దీముఖ్ఎ =వజఅవష%). ఇదంతా చూశాక కథలో ఏదో ట్విస్ట్ ఉంటుంది.. లేకపోతే ఇంత రొటీన్ కథతో దర్శకుడు ఫస్టాఫ్ మొత్తం ఎలా నడిపిస్తాడు అనిపిస్తుంది. అలాగే ఇంటర్వెల్ తర్వాత ఓ పెద్ద ట్విస్ట్. కాస్త లాజిక్‌తో ఆలోచిస్తే ఆ ట్విస్ట్ ఊహించేలాగే ఉంది. మైనర్ అమ్మాయికి డ్రైవింగ్ లైసెన్స్ ఎలా ఇచ్చారనే లాజిక్‌లు గాలికి వదిలేశారు. సెకెండాఫ్‌లో పోలీస్ ఇన్వెస్టిగేషన్ అంతా షార్ట్ అండ్ స్వీట్‌గా చెప్పకుండా సాగదీసిన భావన కలుగుతుంది. లాడ్జ్‌లో సీన్స్ అవసరం లేదనిపించింది. ఎంతో బలంగా ఉండాల్సిన క్లైమాక్స్ తేలిపోయినట్లు అనిపిస్తుంది. తన కూతురు జాడ కోసం తండ్రి పడే తపన నేపథ్యంలో సాగే సన్నివేశాల్లో నరేశ్ భావోద్వేగానికి లోనయ్యేలా చేశారు. ఎక్స్‌పోజ్ లేకపోతే సినిమాలే చూడరు అన్నట్లు తన క్యూట్‌నెస్‌తోనే అలరించిన నీలాఖితో స్కిన్ షో చేయించాల్సిన అవసరం లేదనిపించింది. నటీనటులు, సాంకేతిక నిపుణులు పనితీరుకు వస్తే. అమాయకమైన, స్వచ్ఛమైన ప్రేమను పంచే అమ్మాయిగా, మధ్యతరగతి తండ్రికి గారాల బిడ్డగా నీలఖి అద్భుతంగా నటించింది. పాత్రకు తగ్గట్టు చక్కని వేరియేషన్స్ చూపించింది. క్యూట్‌గా, బబ్లీగా కనిపిస్తూనే గ్లామర్ షోతోనూ మెప్పించింది. తెరపై ఆమె కనబర్చిన నటన చూస్తే చిన్న సినిమాలకు ప్రామిసింగ్ హీరోయిన్ దొరికిన భావన కొయ్య ఎనర్జీగా నటించాడు. అయితే కొన్ని సన్నివేశాల్లో డైరెక్ట్ షాట్స్ కాకుండా సైడ్ యాంగిల్‌లో చూపించారు. కారణమేంటో దర్శకుడికే తెలియాలి. తన గత రెండు చిత్రాల కన్నా ఈ సినిమాలో నటన పరంగా ఫర్వాలేదనిపించాడు. మధ్య తరగతి తల్లిదండ్రులుగా నరేశ్, వాసుకి పాత్రలకు వంద శాతం యాప్ట్ అయ్యారు. కూతుర్నే పంచప్రాణాలు గా భావించే తండ్రిగా సన్నివేశాలకు అనుగుణంగా భావోద్వేగాలు పండించారు నరేష్. ఆ పాత్రలో నరేష్ కాకుండా ఓ తండ్రి కనిపించారు. సిఐ 'అన్వర్'గా మలయాళ నటుడు నితిన్ ప్రసన్న పాత్రకు న్యాయం చేశారు. మురలీధర్ గౌడ్, ప్రసాద్ బెహరా, నాగేంద్రుర పరిధి మేరకు నటించారు. సినిమాను మొత్తం వైజాగ్‌లోని రియల్ లొకేషన్స్‌లోనే చిత్రీకరించారు. సాయికుమార్ దార కెమెరా పనితనం న్యాచురల్‌గా ఉంది. విజయ్ బుల్గానిన్ పాటలు, నేపథ్యం సంగీతం సినిమాను ముందుకు నడిపించింది. ఎడిటింగ్ విషయంలో కాస్త జాగ్రత్త తీసుకుని ఉంటే రన్ ఇంకా షార్ప్‌గా ఉండేది. అక్కడక్కడా సీరియల్ చూసిన భావన కలుగుతుంది. నిర్మాణ విలువలు బావున్నాయి. క్రైమ్‌తో ముడిపెట్టిన రొటీన్ ప్రేమ కథ ఇది. ఈ తరహా కథలతో చాలా సినిమాలే చూశాం. కథ పాతదే అయినా ఇప్పటి యూత్‌కి కావలసిన అంశాలతో ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా దర్శకుడు నడిపించిన తీరు బావుంది. సొసైటీలో జరుగుతున్న అంశాన్నే ఇందులో చూపించారు. మాటలు, స్క్రీన్‌ప్లే విషయంలో కాస్త జాగ్రత్త తీసుకోవలసింది. ఈ తరహా కథలు ఈ మధ్యకాలంలో ఓటీటీలో కూడా విపరీతంగా వచ్చాయి. ఈ సందర్భంలో బిగ్ స్క్రీన్‌పై ప్రేక్షకులను ఏ మేరకు ఆదరిస్తారో చూడాలి.

# ఎలిమినేషన్‌లో పెద్ద ట్విస్ట్ రెండో వారం ఊహించని కంటెస్టెంట్ బయటకు



బిగ్?బాస్ సీజన్ 9 రెండో వారం ఎలిమినేషన్ సమయం దగ్గరపడింది. మరికొన్ని గంటల్లో మరో హౌస్మేట్ బయటకు రానున్నారు. మొత్తం 15 మందితో బిగ్?బాస్ సీజన్ 9 స్టార్ట్ అయ్యింది. అందులో 9 మంది సెలబ్రెటీస్ కాగా.. ఆరుగురు కామనర్స్ హౌస్ లోకి అడుగుపెట్టారు. మొదటి వారం కొరియోగ్రాఫర్ శ్రష్టి వర్మ ఎలిమినేట్ అయిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు రెండో వారం ఎలిమినేషన్ సమయం దగ్గర పడింది. తాజాగా శనివారం హోస్ట్ నాగార్జున హౌస్మేట్స్ కు గట్టిగానే క్లాస్ తీసుకున్నట్లు తెలుస్తోంది. వారం మొత్తం హౌస్మేట్స్ చేసిన మిస్టేక్స్ వీడియోస్ చూపించి మరీ ఉతికారేశారు నాగ్. ఇక ఆదివారం ఎవరు ఎలిమినేట్ కాబోతున్నారనేది ఉత్కంఠగా మారింది. రెండో వారం మొత్తం ఏడుగురు హౌస్మేట్స్ నామినేషన్ లో ఉన్నారు. భరణి, మర్యాద మనీష్, హరిత హరీష్, ప్రియా, డీమాన్ పవన్, సుమన్ శెట్టి, ఫ్లోరా సైనీ నామినేట్ అయ్యారు. అయితే ఆన్ లైన్ సమాచారం ప్రకారం వీరిలో భరణి, సుమన్ శెట్టి ఓటింగ్ లో దూసుకుపోతున్నారు. సుమాన్ శెట్టి అమాయకత్వం.. నిజాయితీకి అడియన్స్ ఫిదా అవుతున్నారు. దీంతో ఓటింగ్ లో అతడు టాప్ లో దూసుకుపోతున్నారు. ఇక భరణి, డీమాన్ పవన్, ఫ్లోరా సైనీ, హరిత హరీష్ కు సైతం ఓటింగ్ పాజిటివ్ గానే వచ్చినట్లు సమాచారం. అయితే తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం రెండో వారం డేంజర్ జోన్ లో ఇద్దరు కామనర్స్ ఉన్నారు. ప్రియా, మర్యాద మనీష్ ఇద్దరు డేంజర్ డోన్ లో ఉన్నారు. సోషల్ మీడియా టాక్ ప్రకారం వీరిద్దరిలో మర్యాద మనీష్ ఎలిమినేట్ అయినట్లుఇక శనివారం (సెప్టెంబర్ 21) బిగ్ బాస్ వీకెండ్ ఎపిసోడ్ ఆసక్తికరంగా జరిగింది. ముఖ్యంగా హౌస్ లో ప్రేమ పక్షులు గా మారిన రీతూ చౌదరి, డీమాన్ పవన్ లకు ఊహించని షాకిచ్చారు హోస్ట్ నాగార్జున. 'రంగు పడుద్ది' కెప్టెన్సీ టాస్క్ లో సంచాలకుడిగా రీతూ ఆటతీరును నాగ్ తప్పు పట్టారు. భరణి విషయంలో తన డెసిషన్ తప్పని వీడియోలతో సహా బయటపెట్టారు. దీంతో రీతూ పాప మొహం మాడిపోయింది. మరోవైపు డిమాన్ పవన్ కెప్టెన్సీ గెలిచిన తీరు సరైనది కాదని.. అతడి కెప్టెన్సీ రద్దు చేశారు నాగ్. మరి ఈ వీకెండ్ ప్రోగ్రామ్ ఎలా సాగనుందో.. ఎవరు హౌస్ నుంచి ఎలిమినేట్ కానున్నారో తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. సమాచారం. ముందు నుంచి రెండోవారం ఎలిమినేషన్ కామనర్స్ నుంచి ఉంటుందని అంతా భావించారు. అయితే హరిత హరీష్ ఎలిమినేట్ కాబోతు న్నారని టాక్ వినిపించింది. ఆ తర్వాత ప్రియా ఎలిమినేట్ అయ్యిందంటూ ప్రచారం సాగింది. కానీ చివరి క్షణంలో ఊహించని ట్విస్ట్ చోటు చేసుకుంది. రెండో వారం మర్యాద మనీష్ ఎలిమినేట్ అయినట్లు సమాచారం. అయితే ఈ విషయంపై క్లారిటీ రావాలంటే ఆదివారం ఎపిసోడ్ వరకు వెయిట్ చేయాల్సిందే.

# 600 మంది డ్యాన్సర్లతో 'అఖండ' మాస్ సాంగ్



నటసింహం నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'అఖండ 2' (తాండవం). బ్లాక్ బస్టర్ సినిమా 'అఖండ' చిత్రానికి సీక్వెల్‌గా ఈ చిత్రం రాబోతుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించిన చిత్ర యూనిట్ అనంతరం జార్జియాలో కూడా పలు కీలక సన్నివేశాలను చిత్రీకరించింది. అయితే తాజాగా రామోజీ ఫిల్మ్ సిటీలో కీలక ఎపిసోడ్‌లను చిత్రీకరిస్తుంది చిత్రయూనిట్. అయితే ఫిల్మ్ సిటీలో జరుగు తున్న ఈ షెడ్యూల్‌లో బాలకృష్ణతో బోయపాటి ఒక మాస్ సాంగ్‌ను తెరకెక్కిస్తున్నట్లు సమాచా రం. దాదాపు 600 మంది డ్యాన్సర్ల ఈ సాంగ్‌లో బాలయ్యతో కలిసి డ్యాన్స్ చేయబోతున్నారు. భాను నృత్య దర్శకత్వం వహిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాకు 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట సంయు క్తంగా నిర్మిస్తున్నారు. ఎం.తేజస్విని నందమూరి సమర్పకులు. సం యుక్త కథానాయికగా నటిస్తుం డగా.. ఆది పినిశెట్టి కీలక పాత్ర పోషిస్తున్నారు.